https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 241 | కర్నూలు | సోమవారం, 15 జనవరి 2024 | పేజీలు 9 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# తెలుగు రాష్ట్రాల్లో.. సంక్రాంతి సంబురాలు



- భోగిమంటలు వేసిన ప్రజలు
- ఇళ్లముందు ముగ్గుల వేడుకలు
- స్టెప్పులు వేసి ఆనందించిన మంత్రి అంబటి

గుంటూరు/హైదరాబాద్, జనవరి14(శ్రీచక్ర) :

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. మూడ్రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పల్లె పట్టణమనే తేడాలేకుండా వేకువజామున లేచి భోగి మంటలు వేసి.. వాటి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. హైదరాబాద్‌లోని పలు కాలనీల్లో సంక్రాంతి సందడి నెలకొన్నది. ఆడపడుచులు రంగురంగులతో సంక్రాంతి ముగ్గులు వేసి వాటిని గొబ్బెమ్మలు, భోగి పండ్లతో అలంకరిస్తున్నారు. ఇక ఎన్నికల ముంగిట పండుగ రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో జోరు పీక్‌లో ఉన్నది. రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు తెల్లవారుజామునే లేచి భోగి మంటలు వేశారు.

2



పాఠకులకు, ప్రకటనకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు.. సంక్రాంతి సందర్భంగా సోమవారం పత్రికకు సెలవు.. తిరిగి పునర్దర్శనం బుధవారం.

- మేనేజింగ్ డైరెక్టర్






పాఠకులు, ప్రకటన కర్తలకు, శ్రేయోబిలాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు

మీ

డా. కె. హరినాథ రెడ్డి

మేనేజింగ్ డైరెక్టర్

శ్రీచక్ర మీడియా గ్రూప్

ఆంధ్రప్రదేశ్ /తెలంగాణ

## తమిళనాడులో పొంగల్ వేడుకలు

- జల్లికట్లుకు సిద్ధమైన ప్రజలు

చెన్నై, జనవరి14(శ్రీచక్ర) :



తమిళనాడులో పొంగల్ వేడుకలు కోలాహలంగా మొదలయ్యాయి. గ్రామాల్లో పండగ సందడి నెలకొంది, ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు వేసి పొంగలి వండివార్చారు. కరోనా జాగ్రత్తలతో ప్రజలుపండగను నిర్వహించారు. తమిళ సంప్రదాయంలో పొంగలికి ప్రాధన్యం ఉంది. ఇకపోతే సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జల్లికట్టు పోటీలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా జల్లికట్టు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో భారీ ఏర్పాట్లు చేశారు. అవనియపురం, పాలమేడు, అనంగానల్లురులో జరిగే జల్లికట్టును వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు ఇప్పటికే తమిళనాడు చేరుకున్నారు. జల్లికట్టులో పాల్గొనేందుకు యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి నేపథ్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. పలు సంస్థలు, కార్యాల యాలు, పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులకు పరుగు, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో కట్టెల పొయ్యిలో పొంగల్‌ను కలెక్టరు వండారు. కోయంబత్తూరులో సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. .వ్యవసాయ పాఠశాల విద్యార్థినులతో కలిసి కొత్త కుండల్లో పొంగలి వండి వేడుకలను ప్రారంభించారు.

## హైదరాబాద్‌లో కానరాని ట్రాఫిక్

- జనం పల్లెలకు వెళ్లడంతో ఖాళీ

హైదరాబాద్, జనవరి14(శ్రీచక్ర) :



సంక్రాంతి సెలవుల సందర్భంగా నగరంలోని వలసజీవుల్లో చాలా మంది సొంతూళ్లకు వెళ్లడంతో రెండురోజులుగా నగరం బోసిపోయింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ తగ్గింది. అధికారులే ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు. మెట్రో రైళ్లలోనూ ప్రయాణికుల రద్దీ రెండు రోజులుగా భారీగా తగ్గింది. పండుగకు ఊరెళ్లే వాహనాలన్నీ సాఫీ ప్రయాణం కోసం ఔటర్ రింగ్ రోడ్డును ఎంచుకుంటుండడంతో గత నాలుగైదు రోజులుగా ఓఆర్‌ఆర్‌పై మాత్రం వాహనాల సంఖ్య బాగా పెరిగింది. ఐదు రోజుల్లో పదిలక్షల వాహనాలు ఔటర్‌పై అదనంగా ప్రయాణం చేసినట్టు సమాచారం. ఇకపోతే నగర రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు కానరావడం లేదు. వాహనాల రొద బాగా తగ్గింది. ట్రాఫిక్ తగ్గిపోవడంతో వాహనదారులు వేగంగా గమ్య స్థానాలకు చేరుకోగలుగుతున్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వాహనాల మోతతో దద్దరిల్లే రహదారులు బోసిబోయి కనిపిస్తున్నాయి. లాక్‌డౌన్ పెట్టినట్టుగా.. పలు కాలనీలు నిర్మానుష్యంగా మారాయి.

## తెలుగు లోగిళ్లలో భోగి సంబరాలు

- ఉత్సాహంగా భోగిమంటలు వేసిన ప్రజలు

విజయవాడ,జనవరి14(శ్రీచక్ర) :



సంక్రాంతి పండగ సందర్భంగా తెలుగు లోగిళ్లు సందడిగా మారాయి. భోగి పండగతో ఉదయమే భోగిమంటలతో కనువిందు చేశారు. పల్లెల్లో తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడుతున్నాయి. ఇళ్ల ముందు రంగవల్లులు కనువిందు చేస్తున్నాయి. భోగి మంటలు వేసి ఆనందోత్సా హాలతో వేడుకలు జరుపుకొంటున్నారు. రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలతో వాకిల్లు అందంగా దర్శనమిచ్చాయి. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. భోగిని పురస్కరించుకుని పలుచోట్ల తెల్లవారుజామున భోగి మంటలు వేశారు. అంతా కలిసి భోగి మంటల వెలుగుల్లో సంక్రాంతికి స్వాగతం పలికారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా వాడవాడలా భోగిమంటల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. విజయవాడ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భోగిమంటల వేడుక నిర్వహించారు. భోగిమంటల వేడుకల్లో బోండా ఉమా పాల్గొన్నారు. గొల్లపూడిలో జరిగిన సాంప్రదాయ ప్రతిబింబించే విధంగా భోగిమంటల వేడుకల్లో మాజీ మంత్రి దేవినేని ఉమ పాల్గొన్నారు.
గుంటూరు,విజయవాడ, ఏలూరు, భీమవరం తదితర ప్రాంతాల్లో ఉదయం భోగి మంటలు వేశారు.
సంక్రాంతి పండుగ విశిష్టతను చాటుతూ సంప్రదాయాలను గుర్తు చేసేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రకాశం జిల్లా ఒంగోలులో సంక్రాంతి శోభ సంతరించుకుంది. నగరంలో వాడవాడలా చిన్నా పెద్దా అందరూ కలిసి భోగి మంటలు వేశారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు








తిరుపతి, జనవరి 13 (శ్రీచక్ర) :

సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగ భాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగాలని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కె.నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు రాష్ట్ర పర్యాటక, యువజన క్రీడా శాఖామాత్యులు ఆర్.కె. రోజా చిత్తూరు తిరుపతి ఎంపీ లు రెడ్డప్ప, మద్దిల గురు మూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి, జిల్లాకు చెందిన శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జే.సి శుభం బన్సల్, డి ఆర్ ఓ పెంచల కిషోర్ తదితరులు ఆదివారం ఒక ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, ఈ మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ సహృద్భావ వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి

- భోగిమంటలు వేసిన ప్రజలు
- ఇళ్లముందు ముగ్గుల వేడుకలు
- స్టెప్పులు వేసి ఆనందించిన మంత్రి అంబటి

**గుంటూరు/హైదరాబాద్, జనవరి14(శ్రీచక్ర) :**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. మూడ్రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పల్లె పట్టణమనే తేడాలేకుండా వేకువజామున లేచి భోగి మంటలు వేసి.. వాటి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. హైదరాబాద్‌లోని పలు కాలనీల్లో సంక్రాంతి సందడి నెలకొన్నది. ఆడపడుచులు రంగురంగులతో సంక్రాంతి ముగ్గులు వేసి వాటిని గొబ్బెమ్మలు, భోగి పండ్లతో అలంకరిస్తున్నారు. ఇక ఎన్నికల ముంగిట పండుగ రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో జోరు పీక్‌లో ఉన్నది. రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు తెల్లవారుజామునే లేచి భోగి మంటలు వేశారు. మంత్రి అంబటి రాంబాబు సత్తెనపల్లిలో భోగి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి డ్యాన్స్ చేసిన ఆయన.. తనదైన స్టెప్పులతో ప్రజలను అలరించారు. అనంతరం మాట్లాడుతూ తాను సంక్రాంతి సంబరాల రాంబాబునేని అన్నారు. గత నాలుగేండ్లుగా సంక్రాంతి సంబరాలు జరుపుతున్నామని వెల్లడించారు. రామచంద్రాపురం నియోజకర్గంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ కుటుంబ సమేతంగా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. పండుగలు తెలుగు వారి సంప్రదాయాల సంరక్షిస్తున్నాయని చెప్పారు. సంక్రాంతి, భోగి అంటే మనసులో ఉన్న మలినాలను కడిగేలాంటిదని తెలిపారు. మంత్రి రోజా.. నగరిలోని తన నివాసం వద్ద భోగి సంబరాల్లో పాల్గొన్నారు. భర్త సెల్వమణితో కలిసి భోగి మంటలు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. నాన్ లోకల్ నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇక్కడకు వచ్చి ఏదో చెబితే ప్రజలు నమ్మరని అన్నారు. భోగి, ఎన్నికలు ముగియగానే మళ్లీ హైదరాబాద్‌కు వెళ్లారని విమర్శించారు. తమ పార్టీని భోగిమంటల్లో తగుల పెడతామని టీడీపీ నేతలు అంటున్నారు. 2019లోనే ప్రజలు ఆ పార్టీ తగలపెట్టారని, వచ్చే ఎన్నికల్లోనూ అదే చేస్తారన్నారు. గ్రామాలకు వెళ్లినవారు వెళ్లగా హైదరాబాద్‌లో ఉన్న వారు పండగ వేడుకల్లో పాల్గొనడంతో జంగనగరాల్లోనూ సంక్రాంతి సందడి కనిపించింది. భోగి మంటలకు పిడకలు, గొబ్బెమ్మలకు కూడా అంతారెడీమేడ్ వ్యవహారాలే నడిచాయి. హరిదాసుల పాటలు. గంగిరెద్దుల ఆటలు.. సంప్రదాయ వస్త్రధారణతో మెరిసిపోతున్న చిన్నారులతో సంక్రాంతి ముందుగానే వచ్చినట్టుంది. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించే వారు ఒక్కచోటకు చేరి రంగవల్లికలు తీర్చిదిద్దుతున్నారు. ఉదయమే పలుకాలనీల్లో భోగిపమంటలు వేశారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు అందంగా దర్శనమిచ్చాయి. లోగిళ్ల ముందు ముత్యాల ముగ్గులు పలుకరించాయి. ఇప్పటికే చాలామంది నగరవాసులు సొంతూళ్లలో బంధువులతో కలిసి పండుగ చేసుకునేందుకు పల్లెబాట పట్టారు. ఇక్కడే ఉన్నవారు చుట్టుపక్కల కుటుంబాలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటున్నారు. రెండు మూడు రోజులుగా ప్రతి ముంగిటా పండుగ వాతావరణం కనిపిస్తోంది. ముంగిళ్లలో తీర్చిదిద్దిన రంగవల్లికలు.. ముచ్చటగా కనిపించే గొబ్బెమ్మలతో చాలా ముందుగానే సంక్రాంతి వచ్చిందా అనిపించింది. సంక్రాంతి... పది రోజులు ముందుగానే.. పల్లెల్లో పండుగ మొదలవుతుంది. ఉదయం, సాయంత్రం.. ఇంటిముందు కళ్లాపి చల్లి... అందమైన ముగ్గులు వేస్తారు. ఆవుపేడతో గొబ్బెమ్మలు చేస్తారు. పూలు, పసుపు, కుంకుమలతో అలంక రిస్తారు. గ్రామాల్లో ఆవులు, గేదెలు ఉంటాయి కాబట్టి పేడకు కొదవ ఉండదు. సిటీలో పేడరంగు లాంటి పౌడర్‌తో కళ్లాపి చల్లి రంగవల్లులు వేశారు. సంక్రాంతి శుభాకాంక్షల అందులో మెరిశాయి. పిల్లలకు భోగిపండ్లు పోస్తూ సంబరాలు చేసుకున్నారు. పలు పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు వేడుకల ఏర్పాటు చేసారు. వేషధారణలు, ముత్యాల ముగ్గుల పోటీలు పెడుతున్నారు. సంప్రదాయ పిండివంటలను రుచి చూపుతున్నారు. తెల్లవారుజామునే.. భోగిమంటలు వేసి.. కొత్త సరదాలను ఆస్వాదించారు. ఇక సంప్రదాయ పిండివంటలు చేసి అమ్మే షాపులు కిటకిటలాడాయి. చేతి వంటలను చెంతకు చేర్చే ఎన్నో షాపులు నగరవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయి. పండుగ సందర్భంగా నగరంలోని కొన్ని హోటళ్ల నిర్వాహకులు సంక్రాంతి ప్రత్యేక ఆహారోత్సవాలు నిర్వహిస్తున్నారు. పులిహోర, నాటుకోడికూర, పప్పుచారు, అరిసెలు, బందరు లడ్డు, బూందీ లడ్డు, పెరుగు ఆవడలను అందిస్తున్నారు. ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి విందు ఆరగించేందుకు రమ్మంటూ ఆహ్వానిస్తున్నారు. అరిసెలు, బొబ్బట్లు, కజ్జికాయలు, జంతికలు, గవ్వలు, చెక్కలు, సున్నుండలు, పూతరేకులను ప్రత్యేక ఆఫర్లతో అందిస్తున్నారు.వ్యాపార కార్యకలాపాల్లో మునిగి తేలుతున్నారు.

# బస్టాండ్లలో తప్పని పడిగాపులు

- సొంతూర్లకు వెళ్లాలనుకున్న వారికి తిప్పలు

**హైదరాబాద్, జనవరి14(శ్రీచక్ర) :**

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లాలన్న ప్రజలకు బస్సులు దొరకక్క నానాయాతన పడ్డారు. ఆదివారం ఉదయం కూడా బస్సుల కోసం వేకువ జామునుంచే బస్టాండ్ల వద్దకు వచ్చినా చేరాల్సిన గమ్యానికి బస్సులు దొరకక్క ఇబ్బందులు పడ్డారు. తమ స్వగ్రామాలకు తరలివెళ్తున్న ప్రయాణికుల రాకతో జూబ్లీ బస్‌స్టేషన్,ఇమ్లిబన్, దిల్‌సుఖ్ నగర్,ఉప్పల్ బస్టాండ్ పరిసరాలు కిటకిట లాడాయి. నగరవాసులు కుటుంబ సమేతంగా పండుగకు తమ ఊళ్లకు వెళ్తుండడంతో సందడి వాతావరణం నెలకొంది. అధికారులు ముందుగా అనుకున్నట్లుగానే రద్దీకి అనుగుణంగా కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ సెక్టార్లలోని వివిధ ప్రాంతాలకు రోజువారి సర్వీసులతోపాటు అదనపు బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడ వైపు ప్రత్యేక బస్సులు నడిపారు. కర్నూలు రూట్లో కూడా బస్సులు నడిపారు.సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీతో ఎంజీబీఎస్, సీబీఎస్‌లు కిటకిటలాడుడాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికుల సౌలభ్యం కోసం ఆర్టీసీ రెగ్యులర్ బస్సులతో పాటు యాభై శాతం అదనపు ఛార్జీలతో ప్రత్యేక బస్సు సర్వీసుల్ని ఏర్పాటు చేసింది. అన్ని బస్సులు ఎంజీబీఎస్ నుంచే నడపడం వల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండటంతో ఆర్టీసీ అధికారులు గత కొన్నేళ్లుగా ఎంజీబీఎస్‌తో పాటు జేబీఎస్, నగర శివారు ప్రాంతాలైన దిల్‌సుఖ్‌నగర్, ఎల్.బి.నగర్, ఉప్పల్, ఈసీఐఎల్, ఆరాంఘర్, మెహిదీపట్నంలతో పాటు ఆర్టీసీ అధీకృత ఏజెంట్లకు కేటాయించిన ప్రాంతాల వద్ద నుంచి బస్సులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రయాణికుల రద్దీతో ఎంజీబీఎస్, సీబీఎస్‌లు కిక్కిరిసిపోయాయి. ఆంధ్రదేశ్‌లోని కొన్ని జిల్లాలకు కాచిగూడతో పాటు సీబీఎస్ హ్యాంగర్‌లనుంచి బస్సులు ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా రోజువారీ సర్వీసులతోపాటు వివిధ ప్రాంతాలకు అదనంగా సర్వీసులను నడిపించా మని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉదయం నుంచి కూడా ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉందని, రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసేందుకు సిద్ధగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# పండుగ భోగి.. పాలకుడు మానసిక రోగి


















- ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసం
- భోగిమంటల్లో ప్రజావ్యతిరేక నిర్ణయాలు
- మళ్లీ అమరావతి నుంచే స్వర్ణయుగ పాలన
- అమరావతి మందడంలో భోగి వేడుకల్లో బాబు,పవన్
- ముగ్గులు వేసి స్వాగతించిన ప్రజలు

**అమరావతి, జనవరి14(శ్రీచక్ర) :**

'పండుగ భోగి.. పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని గ్రామమైన మందండంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. 'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' పేరిట గోల్డెన్ రోల్ స్కూల్ ఆవరణలో భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. భోగిలో చీకటి జీవోలన్నీ తగలబెట్టాం. రాష్ట్ర రాజధానిగా రాజధాని అమరావతే ఉంటుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, సంపద సృష్టించే కేంద్రంగా అమరావతి మారుతుంది. రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. అమారావతి దేవతల రాజధాని..దాన్ని రాక్షసుడు చెరబట్టాడు. 87 రోజులే ఉంది..ఇక్కడి నుండే కౌంట్ డౌన్ ప్రారంభమైంది. రాష్ట్రానికి శుభగడియలు తలుపు తడుతున్నాయి. రాజకీయ హింస, అక్రమాలు, మోసపు హామీలు, అధికార మదం, జగన్ అహంకారాన్ని కూడా భోగిలో తగలబెట్టాం. ధరల పెరుగుదల పేదలను పట్టి పీడిస్తోంది. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు రాజధాని ప్రాంత రైతులు గంగిరెద్దులు, పొంగళ్లతో ఘనస్వాగతం పలికారు. మహిళలు వేసిన ముగ్గులను ఇరు నేతలు కాసేపు తిలకించారు. భోగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...' అడుగడుగునా రాజధాని రైతులకు అవమానం సంక్రాంతి పండుగ రాజధానిలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఒకవైపు సంతోషం..మరోవైపు బాధ కూడా ఉంది. మళ్లీ భవిష్యత్తు మనదే..అమరావతి కేంద్రంగా రాష్ట్రంలో త్వరలో పరిపాలన జరుగుతుంది. సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేది పాడి పంటలు. ఇంటికి వచ్చిన బంధువులతో కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకుంటాం. మీరు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి నారావారిపల్లె రావాలని నా సతీమణి 30 ఏళ్ల క్రితం చెప్పింది. పాతవస్తువులు, పనికిరానివి భోగిలో వేసి పాపాలు తొలగిపోవాలని కోరుకుంటాం. ప్రభుత్వ అసమర్థత, విధ్వంస విధానాల వల్ల ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..కానీ ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు..అన్నింటినీ నాశనం చేశాడు..దానికి ఉదాహరణ అమరావతి రాజధానే. పగవాళ్లు కూడా పడనన్ని ఇబ్బందులు భూములిచ్చిన రైతులు పడ్డారు..అడుగడుగునా అవమాన పడ్డారు. రాష్ట్ర రాజధాని కోసం 35 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. ఉదారంగా ముందుకు వచ్చి భూములిచ్చిన మిమ్మల్ని రాజధానిలో భాగస్వామ్యం చేసి పేదరికం నుండి బయటకు తీసుకురావాలని చూశాను..కానీ ప్రభుత్వం మారడంతో అనుకున్నది జరగలేదు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని రోడ్డుపై నిలబెట్టారు..ఇది ప్రభుత్వ అహంభావం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పక్క భోగి..రేపు సంక్రాంతి. సంక్రాంతికి మళ్లీ వెలుగులు రావాలని పెద్దలకు పూజలు చేస్తాం. కనుమ రోజు పశువులకు పూజలు చేసి పశుసంపద పెరగాలని ఆకాక్షిస్తాం. సుసంపన్నమైన సాంప్రదాయం తెలుగు వారి సొంతం. పండుగ కూడా సరిగా జరుపుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. 6 రకాల వస్తువులతో మన ప్రభుత్వంలో సంక్రాంతి కానుకు ఇచ్చాం. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్త్రవులకు క్రిస్మస్ కానుక అందించాం. వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది..పండుగ జరుపుకోలేనంతగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, పన్నుల మోత మోగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ బాదుడు దెబ్బకు పేదవాడు బతికే పరిస్థితి లేదు. రూ.10 ఇచ్చి వంద దోచుకుంటుంన్నాడు .టీడీపీ-జనసేన వచ్చాక రూ.15 ఇచ్చి దాన్ని రూ.100 చేసే విధానం తీసుకొస్తాం. వందను వెయ్యి...వెయ్యిని పది వేలకు పెంచేలా..సంపద సృష్టికి చర్యలు చేపడతాం. రాజధానికి ఇచ్చిన 35 వేల ఎకరాల భూమిలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే భూమి పోగా..ఇంకా 8 వేల ఎకరాలు మిగులుతుంది. ఈ 8 వేల ఎకరాలను కొద్దికొద్దిగా అమ్ముకుంటే లక్షకోట్ల సంపద వస్తుంది. ఎకరా రూ.30 కోట్లకు అమ్మితే రూ.3 లక్షల కోట్ల సంపద వస్తుంది. హైటెక్ సిటీ ఎదురుగా 25 ఏళ్ల క్రితం ఎకరా లక్ష ఉండేది..ఇప్పుడు వంద కోట్లు అమ్ముతోంది. ఇది సంపద సృష్టించే మార్గం. కూల్చడం తప్ప..నిర్మిచడం తెలియని వ్యక్తి జగన్. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదు..పంట కొనుగోలు చేయడం లేదు..వరదలు వస్తే వారివైపు చూడటం లేదు. రాష్ట్రంలో 466 మండలాల్లో కరువు వస్తే...106 మండలాల్లోనే ఉంది అని చెప్పి కేంద్ర సాయం కూడా తీసుకోలేదు. మనం కట్టిన అసెంబ్లీలో సమావేశాలు, సచివాలయంలో మంత్రిమండలి నిర్వహిస్తున్నారు. హైకోర్టు భవనం కూడా నిర్మించాం. రాజధానిలో ఐదేళ్ల క్రితం కట్టిన బిల్డింగులు చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. రోడ్లను కూడా తవ్వుకుపోతున్నారు. హైకోర్టు జడ్జిల కోసం నిర్మించిన ఇళ్లను కూడా పూర్తి చేయలేదు. 3 రాజధానుల పేరుతో విశాఖ పోతున్నామంటున్నారు. రాజధాని రైతుల గెలుపు 5 కోట్ల ఆంధ్రులు, తెలుగుజాతి గెలుపు. తెలుగుజాతి కోసం మీరు త్యాగం చేశారు...మీ త్యాగం వృధా కాదని ఆకాంక్షిస్తున్నా. 3 రాజధానులు ప్రపంచంలో ఎక్కడా లేవు. ఎన్నికల ముందు అమరావతి రాజధానిగా ఉంటుంది..ఇక్కడే ఇళ్లు కట్టుకుంటున్నా అన్నాడు. కానీ అధికారంలోకి రాగానే 3 ముక్కలాట ఆడుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... నాలుగేళ్లుగా రాష్ట్రానికి పీడపట్టింది...ఆ పీడ వదిలే సమయం వచ్చింది. రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో కాల్చివేశాం. మీ కష్టాలు నాకు తెలుసు..మీపై జరిగిన దాడి, అనుచిత వ్యాఖ్యలు చేసిన, లాఠీలతో కొట్టిన ఘటనలు నన్ను కలిచివేశాయి. మీ ఆవేదన చూడలేకనే టీడీపీ-జనసేనను కలిశాయి. ప్రతి ఆడబిడ్డకు హామీ ఇస్తున్నాం..ఏ ఉద్దేశ్యంతో మీరు రాజధానికి భూములిచ్చారో దాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. బంగారం లాటి రాజధాని నిర్మించుకుందాం. ప్రతి సారి జై అమరావతి అన్నప్పుడల్లా జై ఆంధ్ర నినాదాన్ని కూడా లేవనెత్తాలి. జై అమరావతి అన్న ప్రతిసారి అది అమరావతి సమస్యగా అనుకుంటున్నారు..కానీ ఇది 5 కోట్ల మంది సమస్య. మీకొచ్చిన కష్టం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వాసులకు రావొచ్చు..కడపలోని పులివెందుల వాసులకూ రావొచ్చు. యువజన శ్రామిక రైతు అని పార్టీలో పేరు పెట్టుకున్నారు తప్ప..రైతులకు ఏమీ చేయలేదని పవన్ కళ్యాణ్ అన్నారు.

# ముస్లీంలందరూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలి

- కర్నూలు ప్రజలకు సేవ చేసే టి.జి భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ చైర్మన్ ఎం.ఎ షరీఫ్



**కర్నూలు, జనవరి 14(శ్రీచక్ర) :**

ముస్లీంల ఓట్లతో ఎన్నికల్లో గెలిచిన నేతలు ముస్లింలకు ఏం చేశారని మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ షరీఫ్ ప్రశ్నించారు. ఆదివారం కర్నూలు నగరంలోని మౌర్య ఇన్‌లో మైనారిటీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముస్లీం, మైనారిటీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ మౌలాన, జనసేన కర్నూలు అసెంబ్లీ ఇంచార్జి అర్షద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.జి కుటుంబం అంటే నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తుందన్న విషయం అందరికీ తెలుసన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో టి.జి భరత్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. వక్ఫ్ బోర్డు భూములను కాపాడటంలో ఆయన విఫలమయ్యారన్నారు. కర్నూల్లో లక్షకు పైగా ఉన్న ముస్లింలకు న్యాయం జరగాలా, లేదా హాఫీజ్ ఖాన్ ఒక్కరికి న్యాయం జరగాలా అని అన్నారు. టి.జి కుటుంబం ముస్లీంలకు ఎంతో సేవ చేసిందన్నారు. ప్రతి ముస్లీం ఇప్పటికైనా మేల్కోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలన్నారు. మతం చూడకుండా ముస్లీంలకు మంచి చేసే వ్యక్తికే ఓటు వేయాలని, ఈ విషయాలను ప్రతి ఒక్క ముస్లీంకు తెలపాలని ఆయన నాయకులకు సూచించారు. అనంతరం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ మౌలాన మాట్లాడుతూ వైసీపీకి ముస్లీంలపై ప్రేమ ఉంటే ఉర్దూ యూనివర్శిటీ ఎప్పుడో పూర్తయ్యేదన్నారు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ గురించి ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందన్నారు. ఆయన ఓట్ల కోసం ముస్లీంల వద్దకు వచ్చి నటిస్తారన్నారు. చంద్రబాబు హయాంలో దుల్హన్ పథకం ద్వారా రూ. 50 వేలు ఇస్తే.. ఈ ప్రభుత్వం లో 10వ తరగతి చదవాలని రూల్స్ పెట్టారన్నారు. ముస్లీంల పెళ్లిల్లకు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పిన సమయంలోనే ఈ నిబంధనలు ఉంటాయని చెప్పాల్సిందని మండిపడ్డారు. ఇక కర్నూల్లో జరుగుతున్న రాజకీయాలను తాను గమనిస్తూనే ఉన్నానని ముస్తాక్ అన్నారు. ఇక్కడ మౌలానాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారన్నారు. కర్నూలు అభివృద్ధి చెందాలంటే నిస్వార్థంగా సేవ చేస్తున్న టి.జి భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ముస్లీంలను కోరారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రం మూడు ముక్కలవ్వకుండా ఉందంటే మూడు రాజధానుల బిల్లు శాసనమండలికి వచ్చినప్పుడు దానిని ఆమోదించకుండా సెలక్ట్ కమిటీకి పంపిన ఎం.ఎ షరీఫ్ కారణమన్నారు. లేదంటే అక్కడో రాజధాని, ఇక్కడో రాజధాని అంటూ రాష్ట్రంలో మూడు రాజధానులుండేవన్నారు. ఆ సమయంలో ఆయనపై ఇష్టానుసారంగా మాట్లాడినా ఓపికతో వ్యవహరించిన తీరు ఎంతో గొప్పదన్నారు. ఇక కర్నూల్లో ఉన్న నాయకులు ఓట్ల కోసం ఎన్ని నాటకాలైనా ఆడతారని చెప్పారు. ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తమ టి.జి కుటుంబాన్ని ఓడించేందుకు జాయింట్ యాక్షన్ కమిటీ ( జే.ఏ.సీ)లు ఏర్పాటు చేసుకుంటారన్నారు. ముస్లీంలకు ఎంతగానో ఉపయోగపడే ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణం పూర్తవ్వకపోతే జేఏసీ ఎందుకు ఏర్పాటుచేయలేదని, నంద్యాలలో ముస్లీం కుటుంబం ఆత్మహత్య చేసుకుంటే వారికి న్యాయం చేసేందుకు జేఏసీ ఎందుకు ఏర్పాటు కాలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో మేము పోటీ చేస్తున్న సమయంలోనే జేఏసీలు పుట్టుకొస్తాయన్నారు. ముస్లీంలమంటూ ఓటు వేయాలని మతం పేరు చెప్పి ఇళ్లకు వెళతారని, మా దగ్గర మాత్రం అన్ని మతాల వారు పనిచేస్తున్నారన్నారు. ఇక జేఏసీ ఏర్పాటుచేసి ఏదో సాధించాలనుకుంటున్న ముస్లీం నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముస్లీంల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏం కావాలో లెటర్‌లో రాసి తన దగ్గరకు తీసుకొస్తే ఆ లెటర్ పై సంతకం చేస్తానని చెప్పారు. తాము ఇతర నాయకుల మాదిరిగా డబ్బుల కోసం రాజకీయాల్లోకి రావడం లేదని, ప్రజలకు సేవ చేస్తూ కర్నూలును అభివృద్ధి చేసేందుకు రాజకీయాల్లోకి వస్తున్నామన్నారు. ప్రజలందరూ మతం కాదు.. మనిషిని చూడాలని ఆయన కోరారు. అనంతరం జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్ మాట్లాడుతూ ముస్లీం మైనారిటీలు అందరూ విచక్షణతో ఆలోచించి సరైన నేతను ఎంచుకొని ఓటు వేయాలన్నారు. మనవాడని అందలం ఎక్కిస్తే మన జీవితాలను దుర్భరమైన పరిస్థితుల్లోకి నెట్టి వేశారని.. అలాంటి వ్యక్తులకు వ్యతిరేకంగా మైనారిటీలందరూ ఏకమై ఓడగొట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన టి.జి భరత్ ను గెలిపించాలని అర్షద్ కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కమిటీ నగర అధ్యక్షుడు హమీద్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహిద్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బషీర్, పార్లమెంట్ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముంతాజ్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు అబ్బాస్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఇబ్రహీం, మైనారిటీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి మెహబూబ్, నగర ఉపాధ్యక్షులు జుబేర్ ఆలీఖాన్, ఇమ్రాన్ సలీం, రజాక్, 11వ వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, మైనారిటీ సెల్ కర్నూలు నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ గౌస్, సలీం ఖాన్, ఖాజా మొహిద్దీన్, మన్సూర్ ఆహ్మద్, అధికార ప్రతినిధి అబ్దుల్లా, రమీజ్ బాషా, కె.వి సుబ్బారెడ్డి, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 161 అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం..!

- ముగ్గురు వ్యక్తుల అరెస్ట్
- రూరల్ సీఐ రమణా రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 14 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరుకు సమీపంలో ఉన్న జమ్మలమడుగు క్రాస్ రోడ్లో చిన్నశెట్టిపల్లె వద్ద అక్రమ రవాణా చేస్తున్న 161 మద్యం బాటిళ్లు, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ కె.రమణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న 161 మద్యం బాటిళ్ళతో పాటు కాటం.వీరేంద్ర, కోగటం షరీఫ్, వడ్ల నాగచైతన్య లను అరెస్టు చేశామన్నారు. రాబోవు ఎన్నికల సందర్భంగా, పై అధికారుల ఉత్తర్వుల మేరకు, ప్రొద్దుటూరు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి, బి. శివ ప్రసాద్, ప్రొద్దుటూరు రూరల్ సబ్- ఇన్స్పెక్టర్ ప్రొద్దుటూరు రూరల్ సిబ్బంది ప్రొద్దుటూరు మండలం, చిన్న శెట్టి పల్లి క్రాస్, ప్రొద్దుటూరు- జమ్మలమడుగు బైపాస్ రోడ్డు నందు వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా, ఒక ఇన్నోవా కార్ రిజిస్టర్ నెంబర్ ఎపి 37సిహెచ్9919 నందు కాటం వీరేంద్ర, మరో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం బాటిల్లను రవాణా చేస్తూ ఉండగా, వారిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న మద్యం బాటిల్లను ఇన్నోవా కార్ ను పంచయతిదారుల సమక్షములో సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి, వారిని జుడిషియల్ కస్టడీ నిమిత్తం కోర్ట్ వారి ఎదుట హాజరు పెట్టడం జరిగిందన్నారు. అలాగే రాబోవు ఎన్నికల సందర్భంగా శనివారం ప్రొద్దుటూరు టౌన్ ఇన్స్పెక్టర్ యం. శ్రీకాంత్, ప్రొద్దుటూరు ఎ టౌన్ యస్.ఐ , వారి సిబ్బంది, వాసవి సర్కిల్, అమ్మవారిశాల స్ట్రీట్, ప్రొద్దుటూరు నందు వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా, ఒక వ్యక్తి బ్యాగ్ తో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా, అతనిని అదుపులోకి తీసుకొని చెక్ చేయగా అతని వద్ద 35,00,000 రుపాయుల డబ్బులు ఎటువంటి బిల్లు లు లేకుండా ఉండినదున పై డబ్బులను సీజు చేసి ఇన్ కము టాక్స్ డిపార్టుమెంటు, తిరుపతి వారికీ అప్పజెప్పడ మందిని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై శివప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నగర ప్రజల చిర కాల స్వప్నం నెరవేరిన వేళ

- గత ప్రభుత్వాలు ఏవి పట్టించుకోని సమస్య వైసీపీ ప్రభుత్వం పరిష్కరించిన సమస్య





**కడప సిటీ, జనవరి 14 (శ్రీచక్ర) :**

కడప నగరంలోని ప్రముఖ గోకుల్ లాడ్జి నుండి క్రిష్ణా సర్కిల్ వరకు ఇరుకైన రోడ్డు వలన ప్రజల ట్రాఫిక్ సమస్యలు వర్ణనాతీతంగా ఉండేవి. గత ప్రభుత్వాలేవీ కూడా ఈ సమస్య పట్ల దృష్టి సారించ లేదు. వైసిపి పార్టీ వ్యవస్థాపకులు ముఖ్యమంత్రివర్యులు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి కడప నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడానికి ఇప్పటికే దాదాపు రూ.2,125 కోట్లు విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగానే ఈ రోజు మీరు చూస్తున్న "గోకుల్ సర్కిల్ నుండి క్రిష్ణా సర్కిల్" వరకు గల అందమైన రోడ్డు. ఈ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో, నా బాధ్యతగా, మొదటగా, నా పూర్వికులనుండి సంక్రమించిన విలువైన మూడు రూములను తొలగించడం జరిగింది. అని డిప్యూటీ సీఎం అంజాద్ భాష అన్నారు. ఈ నేలపై పుట్టి, ఇక్కడే పెరిగి, ఈ మట్టిలోనే కలిసిపోయే కడప నగరవాసులు ప్రతి ఒక్కరూ, ఇది నా కడప అని గర్వంగా చెప్పుకొనేలా కడప నగరం అభివృద్ధి చెందడం, మన కడప నగర వాసులందరికి సంతోషకరమైన విషయం. అని ఆయన అన్నారు.

# అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అంక్షింతలు పంపిణీ



**పెద్దకడబూరు, జనవరి 14 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంళం గ్రామానికి అయోధ్య నుంచి వచ్చిన అంక్షింతలను రామభక్తులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పురవీదుల గుండా మేళతాలతో ఊరేగించారు. అనంతరం శ్రీ రామచంద్రుని అంక్షింతలను గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తెలుగు చిన్న వీరేష్, లక్ష్మన్న, బోయ కడబూరి, ఉసేని, టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్ అధిక సంఖ్యలో రామభక్తులు పాల్గొన్నారు.

# కర్నూల్లోని నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్ మేళా

- నన్ను గెలిపిస్తే యువతకు మంచి భవిష్యత్తు అందిస్తా
- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్




**కర్నూలు, జనవరి 14(శ్రీచక్ర):**

కర్నూల్లో ఉన్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ తెలిపారు. ఆదివారం మౌర్య ఇన్‌లో ఆయన జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు రోజురోజుకూ పెరిగిపోతున్నారన్నారు. తమ కంపెనీలో వేలాది మందికి ఉపాధి కల్పించామని.. అయినప్పటికీ ఉద్యోగం కావాలంటూ తన వద్దకు రోజూ 10 దాకా అప్లికేషన్లు వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 18 కంపెనీలతో మాట్లాడి ఈ నెల 24వ తేదీన మౌర్య ఇన్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి ఇలాంటి జాబ్ మేళాలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు భరత్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే కర్నూలుకు కంపెనీలు తీసుకొచ్చి ఇక్కడే ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. పారిశ్రామికవేత్తగా ఇక్కడకు పరిశ్రమలు తీసుకొచ్చే సత్తా తనకు ఉందని టి.జి భరత్ అన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, హెచ్.డి.ఆర్ యూత్ సభ్యులు శివ, జనార్ధన్, రాజశేఖర్, ఈశ్వర్, శీను, పరమేశ్, శ్రీనాథ్, భరత్, కుమార్, ధను, రాజు, రమేష్, మధు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్థుల చేయూత

- మట్టి ఖర్చులకు రూ. 12 వేలు ఆర్థిక సహాయం



**పెద్దకడబూరు, జనవరి 14 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామానికి చెందిన రాముడు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబం పేదరికంలో ఉండడంతో గ్రామస్థులు చేయి చేయి కలిపి రాముడి అంత్యక్రియలకు రూ. 12 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అధైర్య పడొద్దని కుటుంబానికి అండగా ఉంటామని గ్రామస్థులకు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కేవీపీఎస్ క్యాలెండర్‌ను అందించిన కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రఘు రామ్



**ఒంగోలు, జనవరి 14 (శ్రీచక్ర) :**

ఈరోజు ప్రకాశం జిల్లా కలెక్టర్ గారికి తన ఛాంబర్ నందు నూతన క్యాలెండర్ను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందించడం, జరిగింది. తదుపరి జిల్లాలో దళితుల గ్రామాలకు స్మశాన వాటిక లకు స్థలమందు చేయాలని తెలియజేశారు.

# భారత్ జోడో న్యాయ యాత్రతో దేశ రాజకీయాలలో పెనుమార్పు

కడప సిటీ, జనవరి 14 (శ్రీచక్ర) :



కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు తులసి రెడ్డి గారి మాట్లాడుతూ,అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు నుంచి చేపడుతున్న భారత్ జోడో న్యాయ యాత్రతో దేశ రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్. నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు రాహుల్ యాత్ర జనవరి 14 2024నుండి మార్చి 20 వ తేది వరకు 6713 కిలోమీటర్లు మణిపూర్ నుండి ముంబై వరకు సాగుతుందన్నారు. 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు, 100 లోక్ సభ నియోజకవర్గాలు, 327 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 66 రోజులపాటు ఉంటుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నారన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల, కార్మికుల దుస్థితి, పేద – ధనికుల మధ్య వ్యత్యాసం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. యువత, మహిళలు, అణగారిన వర్గాల వారితో సంభాషిస్తారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశానికి శని గ్రహం ల దాపురించింది. దేశాన్ని అప్పుల భారత్ చేసింది. ఈ 10 సంవత్సరాల్లో రూ.115 లక్షల కోట్ల అప్పు చేసింది. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. వంటగ్యాస్, డీజిల్, పెట్రోలు, ఎరువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మోడీ పాలనలో ప్రజలకు అచ్చే దిన్ బదులు చచ్చేదిన్లు దాపురించాయన్నారు. ఈ విషయాలపై యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు జిల్లా కమిటీకి వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. మీడియా సమావేశంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు శ్రీరాములు,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, సుబ్రహ్మణ్యం శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి



కడప సిటీ, జనవరి 14 (శ్రీచక్ర) :

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తులసి రెడ్డి సూచించారు. ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన విధంగానే ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తులసి రెడ్డి అన్నారు. సమయం చాలా తక్కువగా ఉందని ప్రతిరోజు అంకితభావంతో పార్టీకి పని చేయాలని సూచించారు. ఇండియా కూటమిలోని వామపక్షాలతో ఆమ్ ఆద్మీ పార్టీతో క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు సూచించారు.ఈ కార్యక్రమంలో పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, విష్ణు ప్రీతం రెడ్డి,చీకటి చార్లెస్, శ్యామలమ్మ, చిన్నపరెడ్డి అచ్యుతరాజు, నరసింహారెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## 34వ రోజు కొనసాగిన సమ్మె

- పండగ మీకు పస్తులు మాక జగనన్న. కలెక్టరేట్ ఎదుటభోగి మంటలు వేసి, రోడ్డుపై దోశలు వేస్తూ నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు

కడప సిటీ, జనవరి 14 (శ్రీచక్ర) :

అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కడప కలెక్టర్ ఎదుట వినూత్నంగా భోగిమంటలు రోడ్డుపై దోశలు వేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మి రాజా, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి, సిఐటియు జిల్లా ప్రధాన





కార్యదర్శి బి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు వేతనం పెంచుతామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని. ఇవాళ హామీని అమలు చేయమని 34 రోజులుగా శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తా ఉంటే సజ్జల రామకృష్ణారెడ్డి జీతాలు పెంచం మీరు విధుల్లోకి రండి. లేనిపక్షంలో ప్రత్యామ్నాయం చూసుకుంటామని బెదిరింపు రాజకీయాలకు పోనుకోవడం బాధ్యత రాహిత్యమన్నారు. 30 సంవత్సరాలు పనిచేసిన అంగన్వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయమని అడగడం నేరమా?అని ప్రశ్నించారు. ఉప్పు, పప్పు ధరలు ఆకాశం అంటుతుంటే అంగన్వాడీల వేతనాలు ఎందుకు పెంచరని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి, తల్లికి బిడ్డకు సంరక్షణ కల్పిస్తున్న అంగన్వాడీలపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవరించడం సరికాదన్నారు. సంక్రాంతి మీకు పండుగ అంగన్వాడీలకు ఆకలి కేకలు మిగిల్చడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే మదిలేటి , సిఐటియు నగర అధ్యక్షులు పి చంద్ర రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా నగర కార్యదర్శులు వి శివకుమార్, డి ఎం ఓబులేసు ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రాజేంద్ర, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎంపీ అంజనీ దేవి నాయకులు సావిత్రి,వినీల, నాగవేణి, కృష్ణవేణి సిఐటియు నాయకులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వ్యాయామం చేయాలి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 14 (శ్రీచక్ర) :



ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ, వరకు వ్యాయామం పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాసనగర్లో వార్డు కౌన్సిలర్ జిలానీ బాష ఏర్పాటు చేసిన బీస్ట్ జిమ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. లోపల జిమ్ ఎక్యుప్మెంట్ ను పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్కరూ ప్రతి రోజు వ్యామాయం చేయాలని సూచించారు. శారీరక దృఢత్వం తో పాటు, ఆరోగ్యం దీని వలన లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఏడు సెంట్ల స్థలం వితరణ

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 14 (శ్రీచక్ర) :

మరో మారు దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఏడు సెంట్లు స్థలాన్ని అందజేశారు భవన నిర్మాణ కార్మికుల భవనం త్వరగా నిర్మించాలని ఎమ్మెల్యే రాచమల్లు ఆకాంక్షించారు. ఆదివారం ఆయన పట్టణంలోని దువ్వూరు రోడ్డు లో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం, హాల్ నిర్మాణానికి 7 సెంట్ల స్థలం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేద్దాన్నే నమ్ముకొని కష్టపడి పనిచేసే జీవులు భవన నిర్మాణ కార్మికులని, వారు తాము సమావేశాల నిర్వహణకు ఇబ్బందిగా వుందని తనను కలిసి కార్యాలయం నిర్మాణానికి స్థలం అడిగారని, వారు 3 సెంట్ల స్థలం కోరగా తాను 7 సెంట్లు అందించానని, వారి కార్యాలయంతో పాటు చిన్న చిన్న ఫంక్షన్స్ కు ప్రయోజనకరంగా 5 సెంట్ల స్థలం అనుకొని 7 సెంట్లు అందించానని వివరించారు. బేస్మెంట్ లెవల్ కు వచ్చాక 5లక్షలు సహాయం అందిస్తానని తెలిపారు. దీనితో పాటు వారు ఏకత్రాటి పైకి వచ్చి యూనియన్ గా ఏర్పడితే వారి సంక్షేమానికి 50 లక్షల నిధి ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సేవ, అభివృద్ధి చేసి వుంటే వారికి, లేని పక్షంలో వైసీపీ కి ఓటేయాలని పిలుపునిచ్చారు. కాగా ఈ సందర్భంగా కార్మికుల కార్యాలయ నిర్మాణానికి చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి చెరో లక్ష రూపాయల సహాయం అందిస్తామని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిట్టా బాలాజీ, సత్యం, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాయకులు నాగరాజు, కార్యకర్తలు, ఏపిజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి

ప్రొద్దుటూరు, జనవరి 14 (శ్రీచక్ర) :



మహిళలు ఆర్థికంగా అభి వృద్ధి చెందాలని ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ పేర్కొన్నారు. స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో ఆదివారం దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందచేవారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబానికి చేదోడువాదొడుగా నిలవాలన్నారు. రూ30వేల నుంచి రూ3లక్షల వరకు వీవర్స్లోన్లను సంఘం తరపున వస్తే అందచేయనున్నట్లు తెలిపారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుట్టి నాగశయనం మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందకు గత 14 ఏళ్లుగా సంక్రాంతి సందర్భంగా రంగవల్లుల పోటీలను నిర్వహించి బహుమతులను అందచేస్తున్నామన్నారు. ప్రథమ బహుమతి రూ6వేల మిక్సీని గోదెన సునీత, ద్వితీయ బహుమతి రూ.5వేల మిక్సీని కాటం శశిరేఖ, తృతీయ బహుమతి రూ.4వేల కుక్కర్ను మమతలకు అందచేశారు. 97 మందికి కన్సోలేషన్ బహుమతులుగా రూ.750 విలువచేసే వంటసామగ్రిని అందచేశారు. కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి, కౌన్సిలర్ పోసా వరలక్ష్మి, సంఘం కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య, గంగా జలంధర్, పోసావేణు, రాగా నరసింహారావు. రామకృష్ణ, వెంకట సుబ్బరాయుడు, వెంకటాచలపతి, వుట్టి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ప్రొద్దుటూరు, జనవరి 14 (శ్రీచక్ర) :

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రొద్దుటూరులోని కాన్పుల హాస్పిటల్ వీధిలో, టీడీపీ రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం రంగవల్లులు(ముగ్గుల) పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట ఈ ముగ్గుల పోటీల నిర్వహణ కోసం లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన సిఎం సురేష్ నాయుడు, ఈ పోటీల్లో ప్రతిభ చూపి, విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పాల్గొన్న అందరికీ కూడా బహుమతులు అందజేశారు. ఇక ఈ రంగోలి కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ మల్లేశ్వరి, మహిళా అధ్యక్షురాలు నల్లబోతుల పావని, 10వ వార్డు నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొని, సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా గోదా శ్రీ కృష్ణ కళ్యాణం



ప్రొద్దుటూరు, జనవరి 14 (శ్రీచక్ర) :



ధనుర్మాస పూజా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని శ్రీ కృష్ణాలయంలో దేవస్థాన కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో గోదాదేవి, శ్రీకృష్ణుని కళ్యాణోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవి, శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తులను సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వినియోగం చేశారు. ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం





- తృటిలో తప్పిన ప్రాణాపాయం

**జలదంకి, జనవరి 14 (శ్రీచక్ర) :**

జలదంకి బస్టాండ్ సెంటర్లో ఆదివారం ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం తో తృతిలో ప్రమాదం తప్పింది. వివరాలు మేరకు జలదంకి ఆర్టీసీ బస్టాండ్ కోడలిలో కారు ముందుకు వెళుతుండగా అదే సమయంలో ఆత్మకూరు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు కారు వెనక భాగాన్ని బలంగా ఢీకొనడంతో కారు కొంతమేర దెబ్బ తిన్నది. దీనికిస్థానికులు ఉటా ఉట్టిన గమనించి కేకలు వేయడంతో ఆర్టీసీ డ్రైవర్బసును నిలిపివేచ్చారు.దీనితో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు ప్రాణాపాయం తప్పింది. అనంతరం జలదంకి పోలీస్లు గమనించి స్టేషన్కు వాహనాలు తరలించారు. కారు బాధ్యతలకు న్యాయం చేశారు. గట్టుపల్లి రోడ్డు సెంటర్ నుంచి బస్టాండ్ వైపుగా పోలీస్ స్టేషన్ వరకు వివిధ వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. ఈ సెంటర్లలో రోడ్డు వెంబడి ద్విచక్ర వాహనాల ప్రజలు ఎక్కువగా సంచరిస్తుంటున్నారు. అయితే ఆర్టీసీ డ్రైవర్లు ఏమి గమనించకుండా డ్రైవింగ్ చేస్తుండటంతో ప్రజలు భ్రాంతులకు గురవుతున్నారు. గతంలో కూడా ఇలాంటి పరిస్థితులు చాలా ఎదురయ్యాయని స్థానికులుఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు.ఇప్పటికైనాఆర్టీసీ బస్సు డ్రైవర్లు జలదంకి మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలవకాకుండా వాహనాలు నడపాలని జలదంకి ప్రజలు కోరుతున్నారు.

## ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య



**గూడూరు రూరల్, జనవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్ మండలం హైవే వద్ద పంచర్ దుకాణం వద్ద మహారాష్ట్రానికి చెందిన సుధా సాహు, కమలేష్ సాహు, దంపతులు జీవనం కోసం గూడూరు హైవేపై 3 నెలల నుండి అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నారు.. భర్త లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు.. నిన్న సాయంత్రం డ్యూటీ దిగి ఇంటికి వచ్చేసరికి భార్య వురి వేసుకొని మృతి చెంది ఉండడం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## భూ యాజమాన్య హక్కు చట్టం రైతులకు ప్రమాదకరం

- చట్టం జీఓ ప్రతులు భోగి మంటల్లో దగ్ధం
- చట్టం రద్దు చేసేంత వరకూ పోరాటం
- రైతు సంఘం, సీపీఐ, ఇన్సాఫ్ నాయకుల డిమాండ్



**గూడూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

భూ యాజమాన్య హక్కు చట్టం ప్రమాదకరమని రైతు సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు సీపీఐ కార్యాలయం ఎదుట భూ యాజమాన్య హక్కు చట్టం 512 జీఓ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భూ సమస్యలు న్యాయ శాఖ పరిధిలో ఉండేవన్నారు. ఈ నూతన చట్టంతో రెవెన్యూ ఉన్నతాధికారులే భూ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. దీంతో కేవలం పెత్తందారులు, భూస్వాములను లాభం చేకూరుతుందన్నారు. చిన్న, సన్నకారు రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఈ చట్టం ఎక్కడా అమలు చేయకపోయినా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసేందుకు ముందుకురావడం దురదృష్టమన్నారు. రైతులకు ఇబ్బందికరంగా ఉండే ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో వైసీపీ రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు. సీపీఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు జీ. శశికుమార్, షేక్. కాలేషా మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలతో పాటు ప్రజా సంఘాలు, రైతు సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం 512 జీఓ ప్రతులను బోగి మంటల్లో దగ్ధం చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, రైతు షేక్. బాషా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 150 కుటుంబాలు

- తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలో టీడీపీలోకి భారీగా చేరికలు



**గూడూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ఏలూరుగ్రామంనుండి70కుటుంబాలు, గూడూరు మండలం కొండగుంట గ్రామంలో నుండి80 కుటుంబాలు టిడిపిలోకి చేరిన కుటుంబాలు గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, వైసీపీ నాయకులు కార్యకర్తలకు,తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది ముందుగా మాజీ ఎమ్మెల్యే పార్సిల్ సునీల్ కుమార్ ను, గజపూలమాలతో సత్కరించి, శాలువాలతో సన్మానించిన వైసీపీ నాయకులు కార్యకర్తలు వైసీపీ పార్టీలో సరైన ప్రాధాన్యత, గౌరవం లేనందునే పార్టీని వీడి టిడిపిలో చేరుతున్నామని వెల్లడించిన వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ గెలుపుకు అహర్నిశలు పనిచేసే భారీ మెజారిటీతో గెలిపించుకుని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకి బహుమతి ఇస్తామని, అప్పటిదాకా విశ్రమించ బోమని మీడియాకు తెలియజేసిన వైసిపి నాయకులు కార్యకర్తలు. మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, ఈ వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలను అవినీతి అక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నుండి ఇప్పటికే టిడిపిలో చాలామంది చేరుతున్నారని, అదే కవులు గూడూరు నియోజకవర్గంలో కూడా భారీగా చేరికలు ఉంటాయని, ఈరోజు కొండగుంట ఏలూరు గ్రామాల నుండి టిడిపిలో చేరిన కుటుంబాల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వచ్చే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుని చేసుకునేందుకు, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటానన్నారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో గూడూరు మండలం కొండగుంట నుంచి శ్రీనివాసులు రెడ్డి, మల్లారెడ్డి, అనిల్ రెడ్డి, రాదయ్య, మగ్గం రాజగోపాల్, శ్రీనివాసులు, చిల్లకూరు మండలం ఏలూరు నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## గొలుసు దొంగల అరెస్ట్

**గూడూరు రూరల్, జనవరి 13 (శ్రీచక్ర) :**



గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరి మహిళల మెడలో బంగారు గొలుసులను అపహరించే ఇద్దరు యువకుల అరెస్టు చిట్టేటి అనిల్ కుమార్, సంక్రాంతి శ్రీనివాసులు అనే వారిని అరెస్టు చేసి వారివద్ద నుండి 9 లక్షల విలువచేసే 142 తులాల బంగారు ఆభరణాలు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ ఐ మనోజ్ కుమార్.

## బాలినేనికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి, జనవరి 14 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆదివారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాలినేని సంక్రాంతి తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దం అని, విజ్ఞాన సర్వస్వమని, సామాజిక వికాసం అని, పండిత పామరులకు సమంగా లౌకిక విజ్ఞానం సంక్రాంతి సంబరాల నుండి అందుతుందని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం లేదా మకర సంక్రాంతి అంటారని తెలిపారు. పాత జ్ఞాపకాలన్నిటిని భోగిమంటలకు ఆహుతి ఇచ్చి కొత్త ఆశలు, కొత్త ఆశయాలకు స్వాగతం పలుకుతూ, రంగవల్లులలోగిళ్లు, పచ్చని తోరణాల వాకిళ్ల, భోగితో భోగభాగ్యాలు, ముత్యాల ముగ్గులు, హరిదాసుల కీర్తనలు, డుడూ బసవన్నల దీవెనలతో కమ్మని కనుముతో ముగిసే సంక్రాంతి ప్రతి ఇంటా నవ క్రాంతిని నింపాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ భగవంతుడు సంక్రాంతి పండుగ ద్వారా ప్రజలకు సరికొత్త వెలుగులు నింపాలని దారపనేని పేర్కొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు



**ఒంగోలు, జనవరి 14 (శ్రీచక్ర) :**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు! మకర సంక్రమణం అనేది కేవలం ప్రకృతిలో జరిగే మార్పు మాత్రమే కాదు. మన జీవితంలో కూడా ప్రగతితో కూడిన మార్పు రావాలనే సందేశాన్ని ఈ సంక్రాంతి పండుగ మనకు ఇస్తుంది. మీ యొక్క, మీ బిడ్డల యొక్క బంగారు భవిష్యత్తు కోసం అడుగులు వేసేందుకు ఇది సరైన సమయం, స్వర్ణయుగానికి నాంది పలికేలా ప్రజలంతా సంక్రాంతి సంకల్పం తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నా. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరోసారి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు.

## జలదంకి జేమ్స్, ఐ కేర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**జలదంకి, జనవరి 14 (శ్రీచక్ర) :**

జలదంకి జేమ్స్ ఐ కేర్ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సాఫ్ట్వేర్లు, విద్యార్థులు పలువురు జలదంకి జేమ్స్ సభ్యులుగా ఉంటూ, సంక్రాంతి సందర్భంగా గత 15 సంవత్సరాలుగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యువకులు రక్తాన్ని దానం చేస్తుంటారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా యువత ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఐ కేర్ మిషన్, జలదంకి రెడ్ క్రాస్ అధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పండుగ కోసం సొంత ఇళ్లకు వచ్చిన సాఫ్ట్వేర్లు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించడం వలన ఎన్ని సంవత్సరాలుగా చేయగలుగుతున్నామన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత పులిగుంట మహేష్ రెడ్డి, వాకా హాజరత్ రెడ్డి, శ్రావణ్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 13 (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేట లో పసుపులేటి నేతృత్వం లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ సూళ్లూరుపేట అర్బన్ బిబి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు పసుపులేటి ఉషా కుటుంబ సభ్యులు సహకారంతో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినారు .తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో శుక్రవారం అభ్యుదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు పసుపులేటి గోపాలకృష్ణ నాయుడు ఉషా కుటుంబ సభ్యులు రోహిత సహకారంతో వృద్ధులకు దివ్యాంగులకు నిరుపేదలకు వారి చేతులు మీదగా 70 మందికి దుప్పట్ల పంపిణీ చేశారు . కోళ్ల మిట్టగ్రామంలో పోలేరమ్మ గుడి వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులు ఏకశిరి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది పసుపులేటి కుటుంబ సభ్యులు నిరుపేదలకు సహాయం చేయడంలో ముందుంటారని కొనియాడారు .అలాగే అభ్యుదయ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న మొదట ఈ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా జరిపించడం చాలా ఆనందదాయకంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వెంకటేష్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరుపల్లి కొత్తపాలెంలో కోడిపందాలపై దాడులు

- ఏడు మంది అరెస్టు,ఏడు కోడిలు,6650 రూపాయల నగదు స్వాధీనం



**కోట, జనవరి 13 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం పంచాయతీ సమీపంలో ఏడు మంది కోడి పందాలు ఆడుతుండగా కోట ఎస్సై కి నాగబాబు ఆధ్వర్యంలో ఆదివారం దాడులు జరిపారు.ఈ దాడుల్లో చాకచక్యంగా ఏడు మందిని అరెస్టు చేసి,ఏడు కోడిలను,6,650 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని కోట ఎస్సై నాగబాబు తెలిపారు.ఈ సందర్భంగా కోట ఎస్సై పి. నాగబాబు మాట్లాడుతూ మండలంలో కోడిపందాలపై నిఘాఉంచామని,అందుకోసంగా కోడిపందాలు నిర్వహించకుండా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దాడులు చేపట్టిన వారిలో పోలీసు సిబ్బంది కోటి,గోవర్ధన్, మోహన్ లు ఉన్నారు.

# కోటలో భోగి పండుగ సందడి

- తెల్లవారుజాము నుంచే చలి మంటలు



**కోట, జనవరి 13 (శ్రీచక్ర) :**

కోట మండలం పరిధిలో భోగి పండగ సందడి నెలకొంది.తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేసుకుంటూ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. మొట్టమొదటగా భోగితో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి.భోగి మంటల్లో ఇళ్లల్లోని పాత వస్తువులు విరిగిపోయిన మంచాలు,కుర్చీలు,వాడని వాటిని వేసి చలికి గుడ్ బై చెప్పారు.ఈ సందర్భంగా ఆదివారం కోట మండలంలోని చెందోడు పంచాయతీ పరిధిలోని వైసీపీ సీనియర్ యువ నాయకులు చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలతో కలిసి భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగలను కుటుంబ సమేతంగా జరుపుకుని సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.

# తిరుపతి పార్లమెంటు కన్వీనర్‌గా నీరుగట్టు నగేష్ నియామకం

**తిరుపతి, జనవరి 13 (శ్రీచక్ర) :**

ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి పార్లమెంట్ మరియు అసెంబ్లీ లకు కో.ఆర్డినేటర్ లు నియామకంలి ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్ నేడు సమీపిస్తున్న పార్లమెంటు మరియు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీని నిర్మాణాత్మకంగా బూత్ స్థాయికి తీసుకెళ్లడం కొరకు నూతన కోఆర్డినేటర్ ను నియమించారు . 1.తిరుపతి పార్లమెంట్ కో.ఆర్డినేటర్‌గా నీరుగట్టు నగేష్ 2.తిరుపతి అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా బొంతల రాజేష్ రాయల్ 3.సత్యవేడు (ఎస్సీ) అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా మొరుంపల్లి నందిని 4.సూళ్లూరుపేట (ఎస్సీ) అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా పట్టపు రవి 5.గూడూరు (ఎస్సీ) నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా కోడివాక చందులను నియమిస్తూ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా తిరుపతి జిల్లాలో పార్లమెంటు మరియు అసెంబ్లీలలో పార్టీని ప్రజల్లోకి విస్తారంగా తీసుకుపోతున్న నేపథ్యంలో ప్రస్తుతం సమీపిస్తున్న పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనాటి నుంచి నియమించబడ్డ కోఆర్డినేటర్లు పార్టీని బూత్ స్థాయికి నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు .జరగనున్న పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఆదర్శ నాయకుడు ఢిల్లీ ముఖ్యమంత్రి లిఅరవింద్ కేజ్రీవాల్ పాలనను ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి ఆర్. మణి నాయుడు ఆదేశాలతో పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. పార్టీలో చేరుటకు ఆసక్తి కలిగిన వారు ఆమ్ ఆద్మీ పార్టీ ఆకర్ష్ తో ఆహ్వానిస్తున్నదని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.












# ఈనెల 19న భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ

- ప్రతి వ్యక్తికి హక్కులు కల్పించిన ఆదర్శవంతుడు అందరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చి విజయవంతం చేయాలి: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్



**తిరుపతి, జనవరి 13 (శ్రీచక్ర) :**

విశ్వవిఖ్యాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు విజయవాడలో ఈనెల 19న ప్రారంభించనున్నారని ఇది అందరి పండుగని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్రమంతా పర్యటించి పిలుపునిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆదివారం సాయంత్రం తిరుపతి చేరుకుని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చైర్మన్ మాట్లాడుతూ దాదాపు 200 ఎకరాలలో విశ్వజ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహాన్ని స్మృతి వనాన్ని ఈ నెల 19 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. రూ.400 కోట్లతో స్మృతి వనంలో 3000 మంది సీటింగ్ కెపాసిటీతో కన్వెన్షన్ హాల్, రెండు వేల మందికి సరిపడా ఓపెన్ థియేటర్, ధ్యాన మందిరం, గార్డెన్ ఏర్పాటుతో అద్భుతంగా తీర్చిదిద్దారని, పదివేలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా లైబ్రరీ ఏర్పాటు వంటివి ఉన్నాయని అన్నారు. ఈ స్మృతి వనం ప్రపంచ పర్యాటక ప్రాంతంగా ఆకట్టుకునే విధంగా అద్భుత కళాఖండాలు ఉన్నాయని తెలిపారు. ఈ విగ్రహం ఈక్వాలిటీ లిబర్టీ నాలెడ్జ్ కు నిదర్శనమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత దేశంలో ప్రతి వ్యక్తికి హక్కులు కల్పించిన వ్యక్తి అని కుల మత పార్టీలకు పరిమితం కాదని గుర్తించిన మన ముఖ్య మంత్రి ఈ విగ్రహ ఆవిష్కరణ చేపడుతున్నారని, ఇది అందరి పండుగని అన్నారు. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం కల్పించి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు విగ్రహావిష్కరణకు చలో విజయవాడ నినాదంతో భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని హాజరుకావాలని పిలుపునిచ్చారు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, వివిధ సంఘాల నాయకులు వీరి వెంట ఉన్నారు.

# అంబాని చేతుల్లోకి డిస్నీ ఇండియా..?

అమెరికాకు చెందిన ఎంటర్టైన్మెంట్ సంస్థ డిస్నీ ఇండియా మార్కెట్ లో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు సరికొత్త నిర్ణయాలను తీసుకుంది. భారత్ లో డిస్నీ ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో డిస్నీ ఒక ప్రముఖ దిగ్గజ కంపెనీకి సొంతం అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. డిస్నీ ఇండియాను సొంతం చేసుకునే రేసులో చాలా కంపెనీలు ఉండగా కంపెనీలు చేసిన కోట్ ప్రకారం డిస్నీ ఇండియాను ముఖేష్ అంబాని నేతృత్వంలో రిలయన్స్ కొనే అవకాశం ఉందని అంటున్నారు. లిస్ట్ లో రిలయన్స్ ముందు వరుసలో ఉంది. డిజిటల్ స్ట్రీకింగ్ లో అడుగుపెట్టిన రిలయన్స్ డిస్నీని కూడా సొంతం చేసుకునే మరింత డెవలప్మెంట్ ఉంటుందని అంటున్నారు. సరైన బేరం దొరికితే డిస్నీ ప్లస్ హాట్ స్టార్, స్పోర్ట్స్ హక్కులను కూడా విక్రయించేందుకు డిస్నీ రెడీ అయ్యింది. ఇదివరకు డిస్నీ హాట్ స్టార్ ఐపిఎల్ స్ట్రీమింగ్ రైట్స్ కలిగి ఉండగా ఇప్పుడు అది కూడా కోల్పోయింది. ఐపిఎల్ రైట్స్ ను రిలయన్స్ కు చెందిన వయాకాం 18 దక్కించుకుంది. సో ఎలాగు వయాకాం 18 రిలయన్స్ వారిదే కాబట్టి డిస్నీ హాట్ స్టార్ ని కూడా వారికి ఇస్తే మరింత అభివృద్ధి ఉంటుందని డిస్నీ సంస్థ భావిస్తుంది. వీటికి సంబంధించిన చర్చలు ఇప్పటికే జరుగుతుండగా దీనిపై అఫీషియల్ కన్ ఫర్మేషన్ రవాల్సి ఉందని కొందరు అంటున్నారు. ఐపిఎల్ స్ట్రీమింగ్ తో జియో టీవీకి సబ్ స్క్రైబర్స్ బాగా పెరిగారు. ఈ టైం లో డిస్నీ ఇండియా కూడా రిలయన్స్ సొంతమైతే ఇందులో కూడా రిలయన్స్ నెంబర్ 1 గా నిలిచే అవకాశం ఉంటుంది.

# వణికే చలిలో రోజ్ మసాలా ఛాయ్

వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. వర్షాలు కురుస్తుండడంతో వెదర్ చల్లగా మారిపోయింది. ఇక వచ్చేది కూడా చలి కాలమే. మరో నెల రోజులు గడిస్తే చలి తీవ్రత మరింత పెరుగుతుంది.అయితే గజగజ వణికే చలిలో గరగరం చాయ్ తాగితే ఆ కిక్కే వేరు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతటి చలి అయినా సరే ఒక కప్పు టీ తాగితే శరీరం ఒక్కసారిగా హీటెక్కుతుంది. అయితే ఎప్పుడూ తాగే టీ తాగితే స్పెషల్ ఏముటుంది చెప్పండి. చలికి చెక్ పెట్టేందుకు స్పెషల్ టీ అయితే మరింత బాగుంటుంది. అయితే ఆ టీ కేవలం రుచి మాత్రమే కాకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేది కూడా అయితే మరింత మంచిది. అలాంటి ఆరోగ్యాన్ని పెంపొదించే టీలో రోజ్ మసాలా ఛాయ్ ఒకటి. ఈ ఛాయ్ తాగడం వల్ల చలికి చెక్ పెట్టడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇంతకీ రోజ్ మసాలా ఛాయ్‌ని ఎలా తయారు చేసుకోవాలి.? దీనికి కావాల్సిన వస్తువులు ఏంటి.? తయారీ విధానం ఏంటి.? లాంటి పూర్తి వివరాలు మీకోసం.. రోజ్ మసాలా ఛాయ్‌లో సుంగధ ద్రవ్యాలు, గులాబీ రేకులు సమృద్ధిగా ఉంటాయి. దీంతో ఇది ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రుచిలో కూడా అమోఘంగా ఉంటుంది. రోజ్ టీ తాగడం వల్ల జీర్ణ క్రియ వేగవంతమవుతుంది. గులాబీల్లో ఉండే విటమిన్ ఏ,సీలు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ రోజ్ టీ ఎంతగానో ఉపయోగపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ అధిక రక్తపోటుకు నియంత్రిస్తుంది. అధిక రక్తపోటుకు కారణమయ్యే ఫ్రీరాడికల్స్ నియంత్రించవచ్చు. అలాగే చలికాలంలో వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు ఈ టీతో చెక్ పెట్టొచ్చు. ఈ టీలో ఉండే యాంటీ వైరల్, యాంటీ ఫంగ్, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సీజనల్ వ్యాధులను తగ్గిస్తాయి. ఇక నెలసరి నొప్పులతో బాధపడేవారు రోజ్ మసాలా చాయ్‌ని తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

**ఎలా తయారు చేసుకోవాలంటే..**

ముందుగా పాలను వేడి చేసి అందులో టీ పౌడర్‌ను వేయాలి. అనంతరం కాసేపు మరిగిన తర్వాత ఎండు గులాబీ రేకులు, ఒక చెంచాడు తులసి పొడి వేయాలి. అనంతరం అందులో చిటికెడు దాల్చిన చెక్క పొడి, రెండు యాలకుల్ని వేయాలి. అనంతరం బాగా మరగనివ్వాలి. చివరిగా టీని వడకట్టి అందులో కాస్త తేనె కలపాలి. అంతే గరంగరం రోజ్ మసాలా టీ తయారైనట్లే. చలికి చెక్ పెడుతూ, ఆరోగ్యాన్ని కాపాడే ఈ రోజ్ టీని మీరు తాగేయండి మరీ.

# వేసుకోవడం మానేశారా ఏంటి..?

భారతీయులు ఇన్నర్‌వేర్‌లను కొనడం లేదట.. దీంతో పెద్ద పెద్ద కంపనీలు భారీ నష్టాలూ చవిచూడాల్సి వస్తుందని వారంతా లోబోదిబోమంటున్నారు. వాస్తవానికి భారతీయులు ఇన్నర్‌వేర్ వేసుకోవడం..ఈ 50 ఏళ్లలో అలవాటు చేసుకున్నారు కానీ గతంలో ఇన్నర్‌వేర్ ఎక్కడివి.. ప్రపంచ దేశాలతో పోల్చితే భారతదేశంలో భిన్న సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆచారాలు, విభిన్న మతాలు అందరూ కలిసి మెలిసి ఉండే విధానం ఒక్కటేమిటీ ఏ దేశంలో కూడా భారతదేశంలో ఉన్న కట్టుబాట్లు ఎక్కడ లేవనే చెప్పాలి. భారతదేశం లో పుట్టిన చాలా రకాల సంప్రదాయాలు, కట్టుబాట్లను ప్రపంచ దేశాలు అన్ని కూడా పాటిస్తున్నాయి. ఇప్పటికీ మహిళలు చీరలను ధరిస్తూనే.. కొన్ని ఫ్యాషన్ డ్రెస్ లు కొంత మంది మాత్రం ధరిస్తూ ట్రెండ్ సృష్టిస్తున్నారు. పురుషులు కూడా దోవతిని గోచి పెట్టుకునేవారు. పైన షర్ట్ ధరించేవారు. ఇప్పటికీ కూడా కొన్ని ప్రాంతాల్లో కొంతమంది ఆ ఆచారాలను తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రస్తుతం చిన్నపిల్లలు కొంత మంది ఏదైనా ఫంక్షన్ల సమయంలో గోచి వంటి దుస్తులను ధరిస్తున్నారు. చాలా వరకు ఇప్పుడు విదేశీయుల మాయలో పడి చీరలను పక్కకు పెట్టి డ్రెస్ లు ధరిస్తున్నారు. తాజాగా భారతీయులు ఇన్నర్‌వేర్‌లను కొనడం చాల తగ్గించారని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. పార్టీ వేర్ నుండి సాధారణ, ఆఫీసు దుస్తులు వరకు అన్ని రకాల బట్టలు, బూట్లు, బ్యూటీ ప్రొడక్ట్స్ అన్నింటినీ ప్రజలు కొంటున్నారు. కానీ వారి జాబితాలో లోదుస్తులు, ఇన్నర్‌వేర్‌లు ఉండడం లేదని అంటున్నారు. జాకీ, డాలర్, రూపా (జీశీషిఎవఎ, =బజూఖ, ఐశీశ్రీశ్రీఖతీ) వంటి ఇన్నర్‌వేర్‌ల సంస్థలు భారీగా నష్టపోతున్నాయట. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజల వద్ద ఖర్చు చేయడానికి సరిపడా డబ్బు లేకపోవడమే అమ్మకాలు తగ్గడానికి కారణం అయ్యి ఉంటుందని భావిస్తున్నారు. అలాగే ఎక్కువుగా శాతం ఇండియన్స్ ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆన్‌లైన్ స్టోర్‌లలో ఎక్కువ డిస్కౌంట్లు పొందడమే దీనికి కారణం అని మార్కెట్ విశ్లేషకులు చెపుతున్నారు. మల్టీ బ్రాండ్ ఔట్‌లెట్లు (ఎంబీవో) గతంలో కొనుగోలు చేసినంత స్టాక్‌ను కొనుగోలు చేయడం లేదని స్థానిక దుకాణదారులు చెబుతున్నారు. వారు కొనుగోలు చేసిన వాటికి చెల్లింపులో కూడా జాప్యం చేస్తున్నారు. దీని కారణంగా ప్రొడ్యూసర్స్ వర్కింగ్ క్యాపిటల్ కూడా ప్రభావితమవుతుంది అని అంటున్నారు.

# దెందులూరులో ఘనంగా సంక్రాంతి వేడుకలు





● సంప్రదాయ బద్ధంగా వైభవంగా సంక్రాంతి వేడుకలు

**దెందులూరు, జనవరి 14 (శ్రీచక్ర) :**

దెందులూరు గ్రామంలో రామదండు గ్రామస్తుల ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు సంప్రదాయ బద్దంగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన విద్యావేత్త ప్రగతి సంస్థల చైర్మన్ మొటపర్తి రాజ, రాజేశ్వరి, మానవత సంస్థ మండల అధ్యక్షులు సంపెంగ వేణుగోపాల తిలక్ ,వెంకటలక్ష్మి విజయ నగేష్ విద్యాసంస్థల చైర్మన్ సుగ్గిశెట్టి నూకరాజు, పద్మశ్రీ దంపతుల ఆధ్వర్యంలో తెల్లవారు జామునుండి సంప్రదాయ బద్ధంగా వేధమంత్రలతో అగ్నిహొత్రం చేసి బోగి మంటు వేసి బోగి వేడుకలు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం బోగి మంటల వేసి చిన్నారులపై బోగి పండ్ల తలంబ్రాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 220 మంది బాలికలలు సంప్రదాయ దుస్తులు దరించి ప్రదర్శన చేశారు. గంగిరెద్దు డుడు బసవన్న ప్రదర్శన చేసి సంప్రదాయ ముగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలను నిర్వహించి 160 మంది చిన్నారులకు బహుమతులను అందజేశారు. వందలాది మంది వేడుకల్లో గ్రామస్తులు పాల్గొని పురాతన వస్తు ప్రదర్శనతో పాటు సంక్రాంతి సందర్భంగా రకరకాల పిండి వంటలు వండి ప్రదర్శించారు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో జిల్లా మొదటి స్థానం విజేత వేమన సౌమ్య




**దెందులూరు, జనవరి 14 (శ్రీచక్ర)**

సంప్రదాయబద్ధంగా సంక్రాంతి వేడుకలు జరుపుకోవడంతోపాటు గా మహిళలకు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సంక్రాంతి సంప్రదాయ ంలో భాగంగా రంగవల్లులు పోటీలను నిర్వహించడం జరిగిందని ప్రముఖ పారిశ్రామిక వేత్త. ఎన్ హొటల్ అధినేత నారా శేషు. ఫ్లాష్ సంస్థ నేత శ్రీనివాస్.ధర్మభేరి ప్రాంగణం సభ్యులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఏలూరులోని జూట్ మిల్ పక్కన గల ధర్మ బేరి ప్రాంగణంలో అందమైన రంగవల్లిలా జిల్లాస్థాయి ముగ్గుల పోటీలను ధర్మభేరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 170 మంది వివిధ గ్రామాల నుండి ముగ్గుల పోటీల్లో పాల్గొనగా వారిలో సంప్రదాయబద్ధంగా అత్యంత అందంగా వేసిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన వేమన సౌమ్య (ఝాన్సీ) జిల్లాస్థాయి ముగ్గుల పోటీల్లో మొదటి స్థానం సాధించి 32 అంగుళాలు కలిగిన డిజిటల్ కలర్ ఎల్ఈడి టీవీ ని బహుమతిగా ఎన్ హొటల్స్ అధినేత నారా శేషు చేతుల మీదుగా వేమన సౌమ్య అందుకున్నారు. ఈ ముగ్గుల పోటీల న్యాయ నిర్ణయతలగా గంట సత్యనారాయణ. కమ్ముల ఆదినారాయణ. వ్యవహరించారు సందర్భంగా జిల్లా స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతి పొందిన వేమన సౌమ్యను నగరంలోని పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి ఎల్ఈడి డిజిటల్ టీవీని బహుకరించారు. ముగ్గుల పోటీల్లో జిల్లా నలుమూలల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు భోగిమంటల్లో వేసిన వీరవాసరం అంగన్‌వాడీలు





**వీరవాసరం, జనవరి 14 (శ్రీచక్ర) :**

ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులు భోగిమంటల్లో వేసి నిరసన తెలియజేశారు. అంగన్వాడీల సమ్మె 34 రోజుకు చేరుకున్న సందర్భంలో ఆదివారం సమ్మె శిబిరాల్లో భోగిమంటలు వేసి భోగిమంటల్లో ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు, జీవో నెంబర్ 2 లను వేసి నిరసన తెలియజేశారు. చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించకుండా పాడిందే పాట అన్నట్లుగా ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఎంత కాలయాపన చేసిన సమ్మె విరమించేది లేదని అంగన్వాడీలు ఐక్యంగా ఉన్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అంగన్వాడీల సమ్మె కొత్త అధ్యాయాన్ని తెరవనున్నదని అన్నారు. కావాలనే ప్రభుత్వం సమస్యను సాగలాగుతుందని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి నాయకులు పి.నాగరత్నం, నిర్మల, వై వెంకటలక్ష్మి, శాంతకుమారి, లక్ష్మీ, నాగ పార్వతి తదితరులు నాయకత్వం వహించారు.

## భోగి మంటల్లో జగన్ ప్రభుత్వ హామీ జీవో వేసి తగలబెట్టిన చింతమనేని ప్రభాకర్

**దెందులూరు, జనవరి 14 (శ్రీచక్ర) :**

భోగ భాగ్యాలను ఇచ్చే భోగి పండుగ, సకల సిరులను అందించే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలను కాంక్షిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. చింతమనేని స్వగ్రామం దుగ్గిరాలలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన భోగి వేడుకల్లో గ్రామస్థులతో కలిసి చింతమనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుగ్గిరాల ప్రజలకు, దేశ విదేశాల నుంచి తమ సొంత గ్రామానికి చేరుకున్న గ్రామస్థుల కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన చింతమనేని భోగి వేడుకలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, "పదవీ కాంక్షతో బూటకపు వాగ్దానాలు చేసి ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వ నాశనం అయిందని, కోట్లాది మంది ప్రజలు ఎన్నో అవస్థలు పడుతూ జీవిస్తున్నారని చింతమనేని అన్నారు. సర్వశిక్ష అభియాన్ సహా ఎంతో మంది సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని నేడు గాలికి వదిలేశారు అని, ఆఖరికి పిల్లలకు పౌష్టిక ఆహారం ఇచ్చే అంగన్వాడీ సిబ్బంది సైతం నెలరోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్ల మీదకెక్కి సమ్మె చేస్తుంటే కనీస జాలి లేకుండా పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా జగన్మోహన్ రెడ్డి వారిపై ఎస్మా ప్రయోగించటం సిగ్గు చేటని చింతమనేని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ జనసేన నాయకులు, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బినేని విజయ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మహేష్ యాదవ్, దుగ్గిరాల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## భీమవరం శ్రీ విష్ణు కాలేజ్ విద్యార్థి జి. దుర్గా గణేష్



● సాహస శిబిరానికి ఎంపిక

● కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ ఆర్ కె రాజు

**భీమవరం, జనవరి 14 (శ్రీచక్ర) :**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమండ్రి, యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో నిర్వహించిన సాహస శిబిరానికి భీమవరం శ్రీ విష్ణు కళాశాలకు చెందిన జి. దుర్గా గణేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఐ ఆర్ కె రాజు ఆదివారం తెలిపారు. ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు ప్రమాదవశాత్తూ నదీ జలాల్లో మరియు ఇతర జలాల్లో మునిగిపోతే రెస్క్యూ మెళుకువలను నేర్చుకోవడం. ఇందులో భాగంగా స్విమ్మింగ్, క్యాకింగ్, సర్ఫింగ్, బోటింగ్, ట్రక్కింగ్‌లో శిక్షణ ఇచ్చారు. పి.దుర్గా గణేష్, సహా 9 మంది మరియు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ అధికారి అయిన డా. ఎన్. రాజశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణా సమావేశాలకు నాయకత్వం వహించారు. మొత్తంమీద, ఈ కార్యక్రమం నీటి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలను నొక్కిచెప్పడంతోపాటు సరైన అభ్యాస అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ శిబిరంలో పాల్గొనేందుకు భీమవరం విష్ణుపూర్ బివి రాజు కళాశాలలో ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.దుర్గా గణేష్ ఎంపికయ్యాడు. ఇతనితో పాటు, ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న ఇతర కళాశాలల నుండి 9 మంది విద్యార్థులు కూడా ఈ శిబిరానికి ఎంపికయ్యారయ్యారని వీరందరిని సాహస శిబిరానికి పంపారని ప్రిన్సిపాల్ తెలిపారు.. ఈ శిబిరంలో , రాజమండ్రి, ఆదికవి నన్నయ యూనివర్సిటీ తో పాటు తమిళనాడు, యానాం, బోపాల్ మరియు గుంటూరు వంటి ఇతర రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు కూడా పాల్గొన్నారు.. ఈ శిక్షణ శిబిరం హిమాచల్‌ప్రదేశ్‌లోని పాంగ్‌డామ్‌లోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఎలైడ్ స్పోర్ట్స్‌లో 19 డిసెంబర్ 2023 నుండి 28 డిసెంబర్ 2023 వరకు నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన విద్యార్థులను ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ, డా. కె. పద్మ రాజు ఎన్ఎస్ఎస్ సంధానకర్త డా. వై శ్రీనివాసరావు ఈ బృందన్ని అభినందించారు. దుర్గా గణేష్ ఎంపిక కళాశాల గర్వకారణం అని బి. వి రాజు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఐ. ఆర్. కె రాజు తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా భీమవరంలో 80 మంది పేద కుటుంబాల వారికి దుస్తులు పంపిణీ

**భీమవరం, జనవరి 14 (శ్రీచక్ర) :**



పండుగలు, మన ఇండ్లల్లో శుభకార్యాలు జరిగినప్పుడు సమాజంలో ఉన్న పేద కుటుంబాల వారికి చేతనైన సహకారం అందించడం నిజమైన పండుగగా భావించాలని ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ మల్టిపుల్ చైర్మన్ పి .సుభద్ర దేవి అన్నారు. డిస్టిక్ 110 ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భీమవరం తాడేరు రోడ్డులోని, ఇందిరమ్మ కాలనీలోని 80 మంది పేద కుటుంబాల వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ సౌత్ చైర్మన్ సుభద్రాదేవి పిలుపుమేరకు క్లబ్ సభ్యులు సేకకరించిన దుస్తులను 80 మందికి అందించారని మరిన్ని సేవా కార్యక్రమాలతో క్లబ్ సభ్యులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, గమీని రమ్య, మైధిలి, భాగ్యలక్ష్మి, సత్యవతి, మావుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామునికి 108 రకాల సారే అందజేత

**భీమవరం, జనవరి 14 (శ్రీచక్ర) :**



భీమవరం మెంటేవారి తోటలోని శ్రీకోదండ రామాలయం లోని స్వామి వారికి 108 రకాల పిండి వంటకాలు, పసుపు కుంకుమ లతో సారె అందించారు. పట్టణానికి చెందిన చినిమిల్లి వారి కుటుంబ సభ్యులు మహిళలతో ఉరిగెంపుగా సారేను తీసుకుని వెళ్లారు. ముందుగా ఆలయ అర్చకులు స్వామివారికి సారేకు పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు.

# ప్రజలకు సంక్రాంతి కానుకగా తాడేరు నూతన వంతెన ప్రారంభం

- శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి

**భీమవరం, జనవరి 14 (శ్రీచక్ర) :**

ప్రజలకు సంక్రాంతి పండుగ కానుకగా నూతనంగా రెండు కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించిన తాడేరు వంతెనను ప్రారంభించడం జరిగిందని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వంతెనను ప్రారంభించి వారు మీడియాతో మాట్లాడారు. ముందుగా శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న ఈ వంతెనను రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్వయంగా పరిశీలించి వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. వంతెనకు శంకుస్థాపన చేసిన రెండు మూడు నెలల్లోనే వంతెన పనులు పూర్తి చేయడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను అభినందిస్తున్నానని ఆయన అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటుగా, పట్టణంలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశారని, అదే మాదిరిగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో నిర్మాణానికి నోచుకున్న యనమదుర్రు డ్రైన్ పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్లను నిర్మించడానికి నిధులను కూడా మంజూరు చేయించిన గ్రంధి శ్రీనివాస్ ను అభినందిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో భీమవరం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని, మరొకసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పిస్తే భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై కొంతమందికి అవగాహన లేదని, అందుకే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆరోపించారు. దయచేసి అభివృద్ధిని తెలుసుకోవాలని అన్నారు. వంద పడకల ఆసుపత్రిని సాధించామని, అప్రోచ్ బ్రిడ్జిలకు నిధులు మంజూరు చేయించామని, కంపోస్ట్ యార్డుకు ఆరున్నర ఎకరాల భూమిని సేకరించడంతో పాటుగా రోడ్డు నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయించడం జరిగిందన్నారు. మరో పక్క రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి మొదటి విడతగా 2000 గృహాలను లబ్ధిదారులకు అప్పగించడం జరిగింది అన్నారు. రెండో విడతగా ఈనెల 20వ తేదీ దాటిన తర్వాత లబ్ధిదారులకు అప్పగించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. 900 గృహాలైతే పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు అన్నీ మౌళిక వసతులతో అప్పగించడానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 2500 గృహాలు ఫినిషింగ్ వర్క్ లో ఉన్నాయని అన్నారు. అయితే వీటి పనులను పూర్తి చేయడానికి రెండు మూడు నెలలు పడుతుందని, ఈలోగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తే గృహాలు అప్పగించడం సాధ్యం కాదు కాబట్టి, వీటిని కూడా ఈనెల 20వ తేదీ దాటిన తర్వాత అప్పగించడం జరుగుతుందన్నారు. పట్టణంలో దాదాపుగా వంద కోట్లకు పైబడి నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వెంకటస్వామి వేంద్ర వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు,ఏ ఎం సి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు,తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు,నామన మహేష్, కోడె యుగంధర్, బేతపూడి లోకేష్, గాదిరాజు రామరాజు, గూడపాటి పెద్దిరాజు,చినమిల్లి వెంకటరాయుడు, చెన్ను చంటి,కైలా పాండురంగారావు, నందమూరి ఆంజనేయులు, కొట్టి కుటుంబరావు, బుంగా ప్రహ్లాదుడు, గంటా సుందర్ కుమార్, ఆరేటి వీరాస్వామి నాయుడు, చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# కులవివక్ష అంతంకై ఐక్య పోరాటాలు మరింత ఉధృతం చేయాలి

- రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్
- భీమవరంలో కెవిపిఎస్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



**భీమవరం, జనవరి 14 (శ్రీచక్ర) :**

సమాజంలో కులవివక్ష రోజు రోజుకి పెరుగుతుందని దాని అంతంకై ఐక్య పోరాటాలు మరింత ఉధృతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. భీమవరం మున్సిపల్ కార్యాలయంలో ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా క్యాలెండర్ ను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మార్మూడి విక్టర్ ప్రసాద్, భీమవరం ఆర్డీవో కే శ్రీనివాసులు రాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుమూడి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకై దళితులందరూ ఐక్యంగా అసమానతలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కుల నిర్మూలన ధ్యేయంగా ఉద్యమించాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం దళిత బహుజన అందరూ ఐక్యమవ్వాలన్నారు. భీమవరం ఆర్డీవో కే శ్రీనివాసులరాజు మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవక్ష అంటరానితనం చట్టరీత్యా నేరమన్నారు. మనుషులందరూ సమానమేనని కులాలు పుట్టుకొచ్చి అసమానతలు సృష్టించిందని తెలిపారు. రాజ్యాంగం ఎన్నో హక్కులను కల్పించిందని వాటిని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తుల విజయకుమార్, కే.క్రాంతిబాబు, ఎపి బహుజన జేఏసీ ఫౌండర్ తాళ్లూరి మధు, రాష్ట్ర అధ్యక్షులు కోనా జోసెఫ్, గౌరవాధ్యక్షులు కాటం స్టాలిన్, కార్యదర్శి డి.వి.సాగర్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చవ్వాకుల భరత్, పొన్నమండ బాలకృష్ణ, ఏసుపాదం మరియు తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో అంగన్వాడీలు భోగిమంటల్లో ఎస్మా జీవో కాపీలు దహనం



**భీమవరం, జనవరి 14 (శ్రీచక్ర) :**

పండగలు మీకా పస్తులు మాకా మా సమస్యలు పరిష్కరిస్తేనే మాకు పండగ అంటూ భీమవరం అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో 34వ రోజు సమ్మెఆదివారం కొనసాగింది.భీమవరం రూరల్ వెంప శ్రీరాంపురం గ్రామాల్లో అంగన్వాడీలు భోగిమంటల్లో ఎస్మా జీవో కాపీలు దగ్ధం చేస్తూ నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భముగా అంగన్వాడీలు మాట్లాడుతూ సంక్రాంతి పండగ రోజునైనా కుటుంబ సభ్యులతో పండగ చేసుకుందామనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు పిలిచి వేతనాలు పెంచే విషయంలో పక్కనపెట్టి జూలై నెలలో పెంచుతామని అనటం అంగన్వాడిని మోసం చేయటమే అన్నారు జగన్ గారు పాదయాత్రలో మీరు అమ్మల్లారా అక్కల్లారా చెల్లిల్లారని తల మీద చెయ్యి వేసి దీవిస్తూ తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు పెంచుతాను అని హామీ ఇచ్చారు ఆమెని విస్మరించారని ప్రశ్నించారు నేను విన్నాను నేను కన్నాను ఏ ఆడపడుచులు కన్నీరుతో చూడకూడదని చెప్పిన మీరు అంగన్వాడిని ఎందుకంత మోసం చేస్తున్నారన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాజ్యాంగబద్ధంగా అంగన్వాడీలు పిల్లలు తల్లులకు బాలింతలకు పేద ప్రజలకు సేవలు చేస్తున్నారు సమాజం ముందుకెళ్ళి విధంగా సేవలు చేస్తున్నారు వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కనీస వేతనాలు 26,000 అమలు చేయాలి గ్రా డ్యూటీ అమలు చేయాలని తీర్పు చెప్పిందన్నారు రాజ్యాంగబద్ధంగా సేవలు అందిస్తున్న అంగన్వాడి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు 34 రోజులుగా ఆకలి బాధలతో అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ఏమాత్రం ప్రభుత్వం లో చలనం రాలేదు అన్నారు లేదన్నారు ఆరుసార్లు చర్చిలకు పిలిచి వేతనాలు జులై నెలలో మేము అమలు చేస్తామని చెప్పారు ఎంత పెంచుతామని చెప్పకపోవడం అంగనవాడిలను దగా చేయటమే అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అంగనవాడి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి అన్నారు లేని వాళ్ళ మీరు ఎన్ని బెదిరింపులకు బెదిరించిన అని సివేతులకు పాల్పడిన మేము బెదరము మా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను మరింత ఉధృతం చేస్తాం మాక్కూడా సమయం వస్తుంది బటన్ నొక్కి సమయం ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ విజయలక్ష్మి బి వెంకటలక్ష్మి కె సత్యవతి జి శాంతకం శాంతకుమారి ఎం రమాదేవి సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ సుష్మ కే సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలు స్కిన్ కేర్ విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు?



ప్రస్తుత రోజుల్లో చాలామంది మహిళలు కెరియర్ పై ఎక్కువగా ఫోకస్ పెట్టడం వల్ల వారి స్కిన్ పై తగిన జాగ్రత్తలు తీసుకోలేక పోతున్నారు. అంత సమయం కూడా వారికి ఉండడం లేదు.పోనీ వీకెండ్ లో అయినా స్కిన్ పై జాగ్రత్తలు తీసుకుందామంటే అప్పుడు కూడా పిల్లలు, భర్తతో సమయాన్ని గడిపేస్తూ ఉంటారు. దీనివల్ల చర్మం పాడవచ్చు. అంతేకాకుండా పెరుగుతున్న కాలుష్యం, తీవ్రమైన వాతావరణం సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. కాబట్టి, స్కిన్ కేర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. మరి మహిళలు స్కిన్ కేర్ విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మహిళలు ప్రతిరోజూ మేకప్ వేసుకోవడం మానుకోవాలి. మేకప్‌లో 8 గంటల కంటే ఎక్కువ సమయం గడపడం మీ చర్మానికి చాలా హానికరం. మీరు పూర్తి మేకప్‌తో ఆఫీసుకు వెళితే, అది ఆరోగ్యకరమైన పద్ధతి కాదు. రసాయనాలు అధికంగా ఉండే ఉత్పత్తులను 9-10 గంటల పాటు చర్మంపై ఉంచడం ఆరోగ్యకరం కాదు. ఎందుకంటే మేకప్ కణాలు మీ చర్మ రంధ్రాలలో పేరుకుపోతాయి. ఇది చర్మ సమస్యలకు దారితీస్తుంది. వీలైతే ఎటువంటి మేకప్ వేసుకోకుండా ఆఫీసుకు వెళ్లి మీ చర్మానికి లైట్ కవరేజ్ ఇవ్వండి. మీ చర్మానికి స్వేచ్ఛగా శ్వాస తీసుకోవడానికి కొంత సమయం ఇవ్వడం అవసరం.అలాగే ఆఫీస్ ల వచ్చిన తర్వాత చాలామంది మహిళలు పనిలో పడి కనీసం ఫేస్ వాష్ చేసుకోవడం కూడా మరిచిపోతూ ఉంటారు. కాలుష్యం , ఇతర పర్యావరణ కారకాలు చర్మంపై మురికి , మలినాలను చేరడానికి దారితీస్తుంది. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేయకపోవడం చర్మ సమస్యలకు దారితీస్తుంది. మీ ముఖానికి మంచి క్లెన్సర్ ఉపయోగించాలి. ఆఫీసు నుండి తిరిగి వచ్చిన తర్వాత మీ ముఖం కడగడం అలవాటు చేసుకవడం మంచిది. అలాగే ప్రతి చర్మ సంరక్షణ నియమావళిలో సన్‌స్క్రీన్ తప్పనిసరి. ఆఫీసుకు వెళ్లే ముందు సన్‌స్క్రీన్‌ని అప్లై చేయాలని నిర్ధారించుకోండి. ప్రతి 3-4 గంటల తర్వాత మళ్లీ అప్లై చేయండి. వర్షాకాలంలో కూడా సన్‌స్క్రీన్‌ను స్కిప్ చేయవద్దు. వాతావరణంలో సూర్యుని హానికరమైన కిరణాలు వర్షాకాలంలో కూడా మీకు హాని కలిగిస్తాయి. మరి ముఖ్యంగా స్త్రీలు వర్క్ విషయంలో పడి సరిగా నిద్రపోకుండా ఉంటారు. నిద్ర లేకపోవడం అనేది మీ చర్మానికి మీరు చేయగలిగే చెత్త విషయాలలో ఒకటి. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయాన్నే లేచి ఆఫీసుకు వెళ్లడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇది మీ చర్మాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే రాత్రిపూట మీ చర్మం సహజంగా రిపేర్ అవుతుంది. ఉదయాన్నే చర్మ సంరక్షణా విధానాన్ని అనుసరించడానికి సమయం లేకపోతే సాయంత్రం అనుసరించడానికి ప్రయత్నించాలి. అదేవిధంగా ఎక్స్‌ఫోలియేట్ చేయడం మీ చర్మానికి మంచిది. ఎందుకంటే ఇది పొడి చర్మం నిర్మాణాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మం ఆరోగ్యంగా, మృదువుగా ఉండటానికి సహాయపడుతుంది. మీ చర్మంలో మార్పులను అనుభవించడానికి మీరు వారానికి రెండుసార్లు మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయాలి. మీ చర్మాన్ని రెగ్యులర్‌గా ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల మీ ఛాయను మారుస్తుంది.

# స్ట్రాబెర్రీతో ముఖంపై ముడతలు తొలగించుకోండిలా?



స్ట్రాబెర్రీ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్లు పొటాషియం అలాగే ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. అయితే చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే స్ట్రాబెర్రీ కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అందానికి కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. ముఖంపై ముడతలను పోగొట్టడానికి సహాయపడతాయి. స్ట్రాబెర్రీ లో 90 శాతం వాటర్ కంటెంట్ ఉంటుంది. అలాగే విటమిన్ సి కూడా అధికంగా ఉంటుంది. ఈ పండును తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండు కొలెస్ట్రాల్ ను వదిలించుకోవడానికి, అధిక రక్తపోటును నియంత్రించడానికి, మధుమేహాన్ని నివారించడానికి ఎంతో సహాయపడుతుంది. అలాగే స్ట్రాబెర్రీలు చర్మాన్ని మృదువుగా, అందంగా మార్చడానికి, మొటిమలను నివారించడానికి, చర్మంపై ముడతలను తొలగించడానికి, చర్మాన్ని అందంగా చేయడానికి సహాయపడతాయి. మరి స్ట్రాబెరీ వల్ల ఇంకా ఎటువంటి ప్రయోజనాలు ఉన్నయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఇందుకోసం మొదట స్ట్రాబెర్రీని తీసుకొని జ్యూస్ లా చేసి అందులో ఒకటిన్నర టేబుల్ స్పూన్ పెరుగు, టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు బాగా అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత గోరువెచ్చనీటితో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల నల్లని మచ్చలు మొటిమల సమస్య తగ్గిపోతుంది. చర్మం కాంతివంతంగా అవుతుంది. మరొక రెమిడి విషయానికి వస్తే.. రెండు టేబుల్ స్పూన్ల స్ట్రాబెర్రీ జ్యూస్ లో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసి మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయడం వల్ల వడదెబ్బ సమస్య నుంచి చర్మాన్ని కాపాడుకోవచ్చు. అలాగే రెండు టేబుల్ స్పూన్ల స్ట్రాబెర్రీ జ్యూస్ లో ఒక టీస్పూన్ బియ్యప్పిండి, రెండు టీస్పూన్ల పెరుగును కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఇది మీ ముఖాన్ని కాంతివంతంగా చేయడానికి సహాయపడుతుంది. స్ట్రాబెర్రీల జ్యూస్ లో ఒక టేబుల్ స్పూన్ శెనగపిండిని వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత నీట్ గా కడిగేయండి. ఈ ప్యాక్ జిడ్డుగల చర్మాన్ని తొలగించడానికి, చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి, రంగును మెరుగుపర్చడానికి సహాయపడుతుంది. రెండు టేబుల్ స్పూన్ల స్ట్రాబెర్రీ జ్యూస్ లో ఒక టేబుల్ స్పూన్ తేనెను మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత ముఖాన్ని నీట్ గా కడిగేసుకోండి. ఈ ప్యాక్ మొటిమలను వదిలించుకోవడానికి, మీ ముఖం మెరిసేలా చేయడానికి సహాయపడుతుంది.

email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర






# కొత్త తరహాలో ది గోట్ లైఫ్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ÷-లబెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బ్జడెట్ తో నిర్మించింది. ఏప్రిల్ 10న 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఇవాళ ఈ సినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు. తన స్నేహితుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కు, 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) మూవీ టీమ్ కు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు. సందర్భంగా పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ నా ఫ్రెండ్ ప్రభాస్ చేతుల మీదుగా 'ది గోట్ లైఫ్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఒప్పుకున్నప్పుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు. ఐదేళ్లు 'ది గోట్ లైఫ్' సినిమా కోసం కేటాయించాను. మానసికంగా, శారీరకంగా నజీబ్ క్యారెక్టర్ లా మారిపోయాను. ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీ లేకుండా కష్టపడ్డాను. 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమాకు పనిచేస్తున్నప్పుడు మేము ఎంతగా ఎంజాయ్ చేశామో, రేపు థియేటర్స్ లోనూ ప్రేక్షకులు కూడా అంతే హ్యాపీగా ఫీలవుతారు. అని చెప్పారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా 'ది గోట్ లైఫ్' లో చూపించబోతున్నారు. ఇది పూర్తి స్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావడం విశేషం.

# 'గుంటూరు కారం' రెండ్రోజుల కలెక్షన్స్ ఇవిగో!

మహేశ్ బాబు కొత్త చిత్రం గుంటూరు కారం ఈ నెల 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సాధారణంగా మహేశ్ బాబు సినిమాలకు వచ్చే ఓపెనింగ్ టాక్ ఈ సినిమాకు రాలేదు. రివ్యూల్లో అత్యధికం నెగెటివ్ గానే వచ్చాయి. ఒక్కసారి గుంటూరు కారం కలెక్షన్లు వెల్లడైతే నెగెటివ్ ప్రచారం దానంతట అదే ఆగిపోతుందని దిల్ రాజు వంటి సీనియర్ నిర్మాత వ్యాఖ్యానించాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో గుంటూరు కారం చిత్రబృందం రెండ్రోజుల గ్రాస్ వివరాలు వెల్లడించింది. "రమణగాడి సూపర్ సంక్రాంతి బ్లాక్ బస్టర్... గుంటూరు కారం రెండ్రోజుల్లో వరల్డ్ వైడ్ గా రూ.127 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఈ భోగి పండుగకు మీలో ఉన్న ఇగోలు, ద్వేషాన్ని కాల్చేస్తారని ఆశిస్తూ, మీ అందరికీ భోగి శుభాకాంక్షలు" అంటూ చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ ట్వీట్ చేసింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన గుంటూరు కారం చిత్రంలో మహేశ్ బాబు సరసన శ్రీలీల, మీనాక్షి చౌదరి నటించారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు.



# సైంధవ్‌పై విభిన్నాభిప్రాయాలు




**● వెంకీ బెస్ట్ మూవీ అంటున్న డైరెక్టర్**

విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్' సినిమా సంక్రాంతి స్పెషల్‌గా శనివారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చింది. మొదటి నుండి ఈ సినిమాపై పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. సంక్రాంతికి భారీ పోటీ ఉన్నప్పటికీ.. కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో మేకర్స్ సంక్రాంతి బరిలోకి 'సైంధవ్'ని దింపారు. ట్రైలర్‌లోనే స్టోరీ మొత్తం చెప్పేసినా.. సినిమా వెంకీ కెరీర్‌లోనే ది బెస్ట్ అని చెప్పుకునే కంటెంట్ ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను మొదటి నుండి చెబుతూ వస్తున్నారు. శైలేష్ చెప్పినట్లే.. ఈ సినిమాలో కంటెంట్ బాగుందని, వెంకటేష్ కెరీర్‌లోనే ది బెస్ట్ చిత్రం అవుతుందని.. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నారు. నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా 'సైంధవ్' రివ్యూస్ డిఫరెంట్‌గా చూపారు. వెంకీమామ ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే.. 'సైంధవ్' బెటర్ స్టోరీ. ముఖ్యంగా రైట్స్ చాలా బాగున్నాయి. ఈ సంక్రాంతికి పైసా వసూల్ సినిమా ఇది... అంటూ ఓ నెటిజన్ ఈ సినిమాకు 5కి 3 రేటింగ్ ఇచ్చారు. కంగ్రాచ్యులేషన్స్ వెంకీమామ.. నా గుండెల్లో ఎప్పుడూ నువ్వే ఉంటావ్.. వెంకీ 75 సైంధవ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టేశామ్. థ్యాంక్యూ శైలేష్ కొలనుగారు.. అంటూ ఓ నెటిజన్ నిర్మాణ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. స్టాఫ్ అదిరింది. వెంకీమామ అదరగొట్టాడు. సెకండాఫ్‌లో ÷ట్స్ అయితే మాములుగా లేవు. ఇందులో ఉన్న ఎమోషనల్ సీన్స్‌కి ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతారు. వెంకటేష్ వన్ మ్యాన్ షో. శైలేష్ కొలను ఫ్యాన్ బాయ్ డైరెక్షన్ అంటే ఇలా ఉండాలి.. అంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఇప్పుడే సైంధవ్ చూశాను. యావరేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్. వెంకటేష్‌గారు చాలా బాగా చేశారు. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ చాలా బాగుంది. మొత్తంగా అయితే సినిమా వేరే లెవల్. నవాజుద్దీన్ సిద్ధిఖి ఈ సినిమాకి సర్‌ప్రైజ్ ప్యాకేజ్.. అంటూ ఓ నెటిజన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్రాంతికి వెంకటేష్ హిట్ కొట్టడం మాములే. 5 సంవత్సరాల తర్వాత మళ్లీ సంక్రాంతికి వచ్చాడు.. హిట్ కొట్టాడు. శైలేష్ కొలను ఈ వెంకీ 75తో మళ్లీ వెంకటేష్‌లోని మాస్ చూపించావ్. డిజప్పాయింటింగ్ యాక్షన్ థ్రిల్లర్ అంటూ ఓ నెటిజన్ 2.75 రేటింగ్ ఇచ్చారు. అంతేకాదు ఈ సినిమాకు పాజిటివ్, నెగిటివ్స్ ఏంటో కూడా చెప్పుకొచ్చారు. వెంకటేష్ అభినయం, కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్లస్‌లు అని.. ప్లాట్ నేరేషన్, సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బోర్ కొట్టించే స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మైనస్‌లని తెలిపాడు. ఇలా కొందరు పాజిటివ్‌గానూ, మరికొందరు నెగిటివ్‌గానూ సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ఓవరాల్‌గా అయితే మిక్స్‌డ్ టాకే వినబడుతోంది. మరి ఈ సినిమా హిట్టా, ఎ÷-లాపా అనేది కాసేపట్లో వచ్చే రివ్యూలో తెలుసుకుందాం. వెంకీ ల్యాండ్ మార్క్ ఫిల్మ్ అయిన ఈ 'సైంధవ్'ని నిహారిక ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

# ముగ్గురు మిత్రుల కథే నా సామిరంగ

**● నేడు విడుదల కాబోతున్న నాగ్ మూవీ**

'చాలా విరామం తర్వాత నేను నటించిన మాస్ సినిమా ఇది. నా గత చిత్రాలతో పోల్చితే యాక్షన్ ఘట్టాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సంక్రాంతి సీజన్‌లో పర్‌ఫెక్ట్ మూవీ అని చెప్పొచ్చు' అన్నారు అగ్ర హీరో నాగార్జున. ఆయన నటించిన తాజా చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీ దర్శకుడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్నారు. కేవలం 35 రోజుల్లోనే పూర్తయిన నా చిత్రాలు చాలానే ఉన్నాయి. 'నా సామిరంగ' 72 రోజులు పాటు షూటింగ్ జరుపుకుంది. నేను అరవై రోజుల పాటు పనిచేశాను. అయితే షూటింగ్ డేట్ మొదలుకొని రిలీజ్ డేట్ వరకు పక్కా ప్రణాళికతో వేగంగా పూర్తి చేసిన సినిమా మాత్రం ఇదే. మలయాళ మూల కథకు తెలుగు నేటివిటీకి అనుగుణంగా చాలా మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించాం. ముగ్గురు మిత్రుల స్నేహబంధం చుట్టూ కథ నడుస్తుంది. ఇందులో ప్రేమ, త్యాగం, నమ్మకం..ఇలా అన్ని అంశాలుంటాయి. హృదయాన్ని కదిలించే ఎమోషన్స్‌తో కూడిన అద్భుతమైన కథ అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు రోజుల్లో జరిగే కథ ఇది. 1980 నేపథ్యంలో నడుస్తుంది. తెరపై సంక్రాంతి పండగను చూస్తున్న అనుభూతి కలుగుతుంది. కథాంశం తగినట్లు సంక్రాంతి రోజున విడుదల కావడం ఆనందంగా ఉంది. సినిమాలో నా పాత్ర పేరు కిష్టయ్య. అతను స్నేహం కోసం ఎంతవరకైనా వెళ్తాడు. హీరోయిన్ ఆషికా రంగనాథ్‌తో నాకో ప్రేమకథ కూడా ఉంటుంది. దర్శకుడు విజయ్ బిన్నీ కొరియోగ్రాఫర్ కావడం వల్ల పాటలోనే కథను చెప్పే మంచి నేర్పు ఉంది. ఆయనలోని ఈ ప్రతిభ నచ్చే దర్శకుడిగా అవకాశమిచ్చాను. నా స్నేహితులుగా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఈ నెలాఖరులో షూటింగ్ మొదలవుతుంది. ఆ తర్వాత కొత్త దర్శకుడితో యాక్షన్ సినిమా చేయబోతున్నా. 'పఠాన్' తరహాలో సాగే డిఫరెంట్ యాక్షన్ జోనర్ చిత్రమది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**